Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

315979

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 1-6-1944 No. 53

రోమ్‌రక్షణకై శత్రుసన్నాహాలు

అర్చ్, పాపి, పిచినిస్కో పట్టణాల పతనం

లండను, మే 31: వాటికన్ నగరద్వారాలు బంధించటం, 40 మైళ్లు పొడుగున కెస్సెల్‌రింగ్ రక్షణ శ్రేణిని నిర్మించటం, లిరీనదిని అష్టమదళం లంఘించటం, రోం ముఖముగా పురోగమించటం, ఐరోపా సరస్వతీ పీఠాన్ని ఎల్లయినా రక్షించమని కెస్సెల్‌రింగూ, నాజీ శృంఖలాలనుండి ఆపీఠాన్నే తప్పించమని క్లార్కు సేనాని గర్జించటం, అర్చ్, పాపీ, పిచినిస్కో-పట్నాల పతనం—ఇవీ ఇవాళటి ఇటలీ యుద్ధవిశేషాలు.

ఈక్వడార్ విప్లవం సమాప్తి

కొత్త ప్రభుత్వ స్థాపనకు విప్లవదళాల ఏర్పాటు

బొగోటా, మే 30:

ఈక్వడార్‌లో విప్లవదళాలు టాంకులను పైలెట్ ప్రయోగించి ఘోరయుద్ధం చేసి గ్వాయాక్విల్‌ను ఆక్రమించుకున్నవి. వెలాస్కో ఇబారా (ఈక్వడార్‌కు కొత్త అధ్యక్షుడు కావలసిన వ్యక్తి) ఇప్పుడు కొలంబియాలో ప్రవాసిగా వున్నాడు.

ఈక్వడార్‌లో విప్లవం ప్రారంభించిన మెజర్ గిరాన్ విప్లవదళాలు గ్వాయాక్విల్ పట్టణాన్ని స్వాధీనపరచుకోవడమే గాక కొత్తప్రభుత్వాన్ని పైలెట్ ఈరోజే స్థాపించబోతున్నవి. ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్ ఫాస్టో నవారో అల్లెండీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఈ విప్లవదళాలు నిరాకరించినవి. డాక్టరుకాగ్లోస్ అర్రోయో డెల్ రియో తన అధ్యక్షపదవికి రాజీనామా ఇవ్వగానే, డాక్టరు ఫాస్టో నవారో అధ్యక్షుడయ్యాడు. కొత్తప్రభుత్వం ఏర్పడింది.

నేవనల్ యూనివర్సిటీ రెక్టారుగా, శాసనసభ డిప్యూటీ అధ్యక్షుడుగా పని చేస్తున్న డాక్టరు లియొడోరో మాల్డొనాడో కాంబ్రాగ్వాయాక్విల్‌లో ఈరోజు అరెస్టుచేయబడినాడు.

దేశమంతటా భద్రత ఏర్పడింది. పనిస్తులు యథాస్థితికి వస్తున్నది. డా॥ జోస్ మేరియా వెలాస్కో ఇబారా (ఈక్వడార్ మాజీ అధ్యక్షుడు) 1935 నుంచీ కొలంబియాలోని పాస్టానగరంలో ప్రవాసిగావుంటున్నాడు. ఇతడు ఈక్వడార్‌కు త్వరలోనే రానున్నాడు.

ఈక్వడార్ రాజధానియైన క్విటో నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా దేశీయశాఖామంత్రి అగ్విలార్ వాస్క్వెజ్ బొరీలియో అరెస్టయినాడు.

ఈక్వడార్ విప్లవంలో దాదాపు 80 మంది మరణించారు. వందకుపైగా గాయపడ్డారు.

ఈ విప్లవనాయకుడు కెప్టెన్ గిరాన్ ఇలా తెలియజేస్తున్నాడు: కారాబినెరోస్ (ఈక్వడార్ పోలీసులు) ప్రజలపై అక్రమాలు జరిపారు. యువకసైనికులు అందుకు సహించక స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన ప్రజలకు తిరిగి స్వాతంత్ర్యం చేకూర్చడానికి ప్రభుత్వపైనా, ప్రభుత్వ పోలీసులపైనా తిరుగుబాటు సాగించారు." కెప్టెన్ గిరాన్ వయస్సు 34 సంవత్సరాలు

లండను, మే 30:

ఇంగ్లాండు దక్షిణమున, నైరుతి భాగమున జల్లాలలో నిన్న రాత్రి శత్రువిమాన దాడుల మూలమున కొంత ఆస్తినష్టము కొద్దిగా ప్రాణాపాయం కలిగిందని ప్రకటింపబడుచున్నది. ఒక శత్రు విమానం నాశమయ్యెను. రాయటరు.

జర్మను అధికార ప్రకటన ఇల్లా చెబుతోంది: "పంచమసేన సెక్కానో ప్రవేశించింది. తీరప్రాంతంనుంచి, ఆల్బను పర్వతశ్రేణిదాకా పశ్చిమపార్శ్వాన శత్రువత్తిడి అంతా కేంద్రీకృతమైంది. అక్కడక్కడ మన శ్రేణుల గండు కొట్టడంలో శత్రువులు సఫలులయ్యారు."

జర్మను వ్యాఖ్యాత కెప్టెను లడ్విగ్ ఇల్లా వ్యాఖ్యానిస్తున్నాడు: "అమెరికను సేనలు వాల్మంట్రోనును పట్టుకొన్నా, దాన్ని దూసుకు ఇంకా ముందుకు వచ్చినా, ఇంకా వృద్ధానికి, వాయవ్యానికి తమ సేనలను మరలించుకోవటానికి జర్మనులు సన్నద్ధీహించరు. సాధ్యమైనంతవరకు నిరోధ వ్యూహాన్ని అమలుపరుస్తూ వుంటారు. జర్మనురక్షణశ్రేణిపశ్చిమాన్నుంచి, తూర్పుకు 40 మైళ్లు తీర్చివుంది. అంజియో వాయవ్యాన ప్రారంభమై ఆల్బనో శ్రేణులచుట్టి, సక్కోలో యాదాకాపోయి, అక్కడనుంచి ఈశాన్యానికి తిరిగింది. ఈ శ్రేణి దుర్భేద్యమని శత్రువులకు తెలుసు. అందువల్లనే అమెరికన్లు తమ బలాలను పశ్చిమానికి తరలించారు. ఆల్బనో-లెపినీ శ్రేణుల మధ్యనుంచి వాళ్లు టాంకుదళం దూసుకురాలేకపోవటం గూడా దానికి తోడైంది. గతవారం చివర కొన్ని ప్రాంతాలను వదలి శత్రువులు వెనక్కి తగ్గారుగూడా. ఇప్పుడు లనూవియో - సముద్రతీరాల మధ్య కొడుతున్నారు. మిగతా ప్రాంతాల వాళ్లు ముందుకు రావటం మన వెనక్కి తగ్గటంజరుగుతోంది."

జర్మను విలేఖరి ఈ విధంగా వివరిస్తున్నాడు: "మిత్ర విమానాలు రోం పొలిమేరలలో నిన్నరాత్రి విజృంభించినవి. నేను 12 మైళ్లు యుద్ధరంగంలో తిరిగి వచ్చాను. మాంటికెయిరోలో బయులుదేరి. రోం చేరేసరికి చాలాకాలం పట్టింది. రోంలోని ఎత్తయిన ప్రదేశాలమీంచి చూస్తే బాంబుల ప్రేలుళ్ళు, భీకరసమరం కండ్లకు గట్టినట్లుంది. విమానదాడివల్ల నేను చాలా నేపు రక్షణ గోతుల్లోంచి రాలేకపోయాను.

2 వ పేజి చూడుడు

అగ్నేయ ఆసియా: భారతదేశం

'టైమ్స్' వ్యాఖ్య

లండను, మే 31:

అగ్నేయ ఆసియా యుద్ధ వ్యవహారంలో ఇండియా ప్రాముఖ్యంపై 'టైమ్స్' పత్రిక సంపాదకీయంలో ఇలా వ్యాఖ్యానించారు: "ఇండియాపై గల జవాబ్దారీ చక్కగా నిర్వహింపబడవలెనంటే, ఆ దేశపు సంపదనంతటినీ సమీకరించవలెను. బ్రిటిషు కామన్‌వెల్తు దేశాలతో, మిత్రమండలితో ఇండియా కలిసి, ఆ పని జరగవలెను. రెండవది లేనిచో, మొదటిది సాధ్యం కాదు.

"ఇండియా రక్షణకు నౌకాబలం విస్తారం కావలెను. కేవలం స్థానికంగా లభ్యమయ్యే శక్తితో, కొంతకాలంవరకైనా, ఇండియాను పరికొనసాగను. రాజకీయంగా, ఆర్థికంగా బ్రిటన్, ఇండియాలను అనుకున్నంతగా పొత్తుకుదరడం సులభసాధ్యం కాదు. ఇందెందుకు? క్రిప్సు ప్రతిపాదనలిస్తటికి ఖాయమేనన్నప్పటికీ, భారతీయ పక్షములన్నీ ఏకంకావడానికి సోపానం ఏర్పడలేదు ఇటీవలి భారతదేశ పరిస్థితులను పరికించగా, అక్కడి వివిధ పక్షములు ఏదో ఒకవిధంగా సమాధానపడితే, అంతా కలిసి అధికారస్వీకారం చేయడానికి మార్గం ఏర్పడుతుందని తోస్తుంది. అట్లని కేవలం భారతీయ ప్రయత్నంతోనే సమస్య పరిష్కారమవుతుందని ఎంచరాదు. ఇతరత్రా కూడా ప్రయత్నం అవసరమే.

"భారతదేశ ప్రాముఖ్యాన్ని గమనించి ఎద్దుబండిచందు కాసున్నా కడకు నిదానంగావెళ్లే మిలిటరీజీప్ (మోటారుబండి) వలెనైనా నడ్యయోధయమై పురోగమనం సాగవలెను. ఒక ప్రణాళిక ప్రకారం పనిజరిగితే, నూతనదృక్పథం ఒకటి వెల్లడవుతుంది భారతీయ పక్షములకు బ్రిటను ఇండియాలకు సామరస్యమార్గం ఏర్పడవచ్చును."

చర్చిల్: రూజ్‌వెల్ట్ సమావేశం

ఏడు మాసాల్లోగా

వాషింగ్టను, మే 31:

ప్రెసిడెంటు రూజ్‌వెల్టు 1945 జనవరి 20 వ తేదీ లోపుగా బ్రిటిషు ప్రధాని చర్చిలును కలుసుకోవాలని అనుకుంటున్నట్లు పత్రికాప్రతినిధుల సమావేశంలో ఈరోజున తెలియజేశాడు 1945, జనవరి 20-వ తేదీవరకు తానే అమెరికను ప్రభుత్వానికి అధ్యక్షుడుగా వుంటాడు కాబట్టి, ఆ తేదీలోపుగానే చర్చిలును కలుసుకోవాలని ఉద్దేశిస్తున్నట్లు కూడా రూజ్‌వెల్టు తెలియజేశాడు

బ్రిటిష్, రష్యన్, చైనా రాయబారులు

భావిశాంతిరక్షణ సంస్థవిషయమై కార్డెల్‌హల్ ఇష్టాగోష్ఠి

వాషింగటను, మే 30:

యుద్ధానంతర శాంతిరక్షణసంస్థాపన విషయమై ఆలోచించడానికి అమెరికన్ విదేశాంగ మంత్రి కార్డెల్‌హల్ వాషింగటనలోని బ్రిటిషు రాయబారి లార్డు హాలిఫాక్స్‌తోనూ, సోవియెట్ రాయబారి ఆండ్రీగ్రోమికోతోనూ, చైనా రాయబారి వైటావ్‌మింగ్‌తోనూ ఈ రోజు సమావేశం జరిపాడు. భావిశాంతి సంరక్షణవిషయమై కార్డెల్ హల్ చైనా, రష్యా బ్రిటనుల ప్రతినిధులతో విడివిడిగా ఇష్టాగోష్ఠి జరిపాడు. సమావేశాలు సాధ్యమైనంత త్వరలో జరగవచ్చు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో అమెరికన్ విదేశాంగమంత్రి ఇలా తెలియజేశాడు. "మాస్కోలో గత శరదృతువులో నాల్గురాజ్యాల సమావేశం జరిగినప్పుడు, భావి శాంతిరక్షణ సంస్థవిషయమై వాషింగటనులో ఇట్టి సమాలోచనలు జరపడానికి తీర్మానించబడింది సోవియెటు విదేశాంగమంత్రి మొలొటోవ్ ఆనాడు ఆతీర్మానాన్ని ప్రతిపాదించాడు. వాషింగ్టనులో జరిగే నాల్గు రాజ్యాల సమావేశంలో బ్రిటను, చైనా, రష్యాల తరపున ఏ ప్రతినిధులు పాల్గొంటారో ఇంకా తెలియడం లేదు." అమెరికా తరపున ప్రముఖప్రతినిధిగా తానే పాల్గొంటాడో, లేక ఇతరులెవరైనా పాల్గొంటారో కార్డెల్‌హల్ తెలియజేయలేదు. మాస్కో తీర్మానాన్ని అనుసరించి బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెన్, రష్యన్ విదేశాంగమంత్రి మొలొటోవ్ వీర్దరూ వాషింగటను వస్తారా అని ప్రశ్నించగా కార్డెల్‌హల్ సమాధానం చెప్పలేదు.

నాల్గు రాజ్యాల సమావేశాన్ని వాషింగ్టన్‌లో ఏ తేదీన జరపాలనే విషయాన్ని మిగతా మూడురాజ్యాలు నిర్ణయిస్తరని కూడా హల్ అన్నాడు.

బ్రిటిషు రాయబారి లార్డు హాలిఫాక్స్ పత్రికాప్రతినిధులకు ఇలా తెలియజేశాడు: "యుద్ధానంతర శాంతిభద్రతల రక్షణ సంస్థను స్థాపించే విషయమై అందరికీ విలైన తేదీన చర్చించడానికి అమెరికా సిద్ధంగా వున్నట్లు బ్రిటన్, రష్యా, చైనాలకు తెలియజేయ వలసిందిగా కార్డెల్ హల్ మమ్మలిని కోరాడు"

భావిశాంతి రక్షణసంస్థ స్వరూపం ఏవిధంగా వుండాలో సూచించే చిత్తుప్రతిని గురించి తాము చర్చించినట్లు చైనారాయబారి వైటావ్‌మింగ్ పత్రికా విలేఖరులకు తెలియజేశాడు.

ఎస్. ఏ. డాంగుగారు బ్రిటనుచేరిరి

లండన్, మే 30:

అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసు అధ్యక్షుడగు ఎస్. ఏ డాంగ్‌గారు భారతదేశమునుండి నేడు బ్రిటనువచ్చిరి. ఈ ఎండకాలము బ్రిటనులో జరుగవలసి యుండిన ప్రపంచట్రేడ్ యూనియను కాంగ్రెసుకు హాజరగు సంకల్పముతో వారు భారతదేశమునుండి బయలుదేరిరి. కాని సభ వాయిదాపడినట్లు త్రోవలో ఆయనకు తెలిసెను. ఐనను బ్రిటిషు ట్రేడ్ యూనియను నాయకులతో ముఖాముఖి మాట్లాడుటకై ఆయన తన ప్రయాణమును సాగింపనిశ్చయించెను. అ. ప్రె.

జాసీవద్ద జర్మను తిరుగుదాడులు

రష్యనుసేనలు భగ్నమైనట్లెను

మాస్కో, మే 31:

నిన్నరాత్రి వెలువడిన సోవియటు అనుబంధప్రకటన యిలా చెబుతోంది: జాసీకి ఉత్తరమున జర్మనులు గావించిన పలు తిరుగుదాడులు విఫలమైనవి. ఒక ప్రదేశమున ఒక్కదెబ్బతో మనరక్షణలను ధ్వంసం చేయాలనే తలంపుతో అనేక టాంకులను శత్రువులు మన జర్మనులు వాడిరి కాని పెద్ద విజయమేమీ సాధించలేకపోయారు. అయితే వారు మనరక్షణ శ్రేణిలో అతి కొద్దిగా మాత్రమే చొచ్చుకొని రాగల్గిరి. ఈ పోరాటంలో జర్మనులు విశేషయుద్ధసామగ్రిని, అనేకమంది సైనికులను నష్టపడిరి.

టిరాస్పోల్ వైరుతిగా శత్రుపహారాదళాలు కొంత ముందుకు రావలెనని యత్నించెనుగాని అవి విధిలేక వెనకకు మరలిపోవలసివచ్చెను.

సోవియటు విమానాలు నార్వా ఆఘాతంలో మూడు జర్మను ట్రాలర్లను ముంచినయి. సోవియటు యుద్ధనావలుకూడా 8 శత్రు ట్రాలర్లపై దెబ్బతీసి రెండింటిని ముంచి మూడోదానిని విశేషముగా చెడగొట్టినయి. రాయిటరు.

టర్కీకి కొత్త నాజీ ఏజెంట్ రాక

గెస్టాపోశాఖ కార్యకలాపాలపై అధ్వర్యం

అంకారా, మే 30:

జర్మన్ గెస్టాపోశాఖకు చెందిన ప్రముఖ ప్రతినిధి ఎరిక్ ఫైఫెర్ మే 12 వ తేదీన ఇస్తంబూల్‌కు వచ్చాడు. టర్కీలో జర్మన్ రహస్యశాఖల కార్యకలాపాలపై యాజమాన్యం వహించడమే ఇతడి రాకలోని ఉద్దేశ్యం. టర్కీలో పాతజర్మను ఏజంట్ల అవకతవక చర్యలను సరిదిద్దుకోవడం కూడా ఇతడి రాకకు మరొకకారణం. హిట్లరు ప్రతినిధులు లడ్విగ్ మోయిజిష్ అంకారాలోను, బ్రూనో వుల్ఫ్ ఇస్తంబూల్‌లోనూ పనిచేస్తున్నారు. వీరిపై ఫైఫెర్ అధికారం వహిస్తాడు.

టర్కిష్ బడ్జెట్: జాతీయరక్షణ

లండను, మే 30:

అంకారారేడియో మంగళవారం రాత్రి ఇలా ప్రకటించింది: "టర్కిషు నేషనల్ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సోమవారం నాడు పూర్తి అయింది. శాసనసభ్యులు ప్రభుత్వంపట్ల తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

టర్కిషు శాసనసభలో, ప్రధాని సారాజోగ్లూ బడ్జెట్ చర్చను ముగిస్తూ ఇలా తెలియజేశాడు: "ఈ సంవత్సరం బడ్జెటులో పెద్దమొత్తం జాతీయరక్షణ సన్నాహానికి సంబంధించినదే. అతివాద, మితవాద రాజకీయపక్షాలవారి బలములో మనం పడం. స్వతంత్రదేశంలో, స్వతంత్రంగా జీవించాలన్నదే మనసంకల్పం. పురోగమనిరోధక వైఖరికి మనలో స్థానంలేదు"

మిట్కినా యుద్ధంలో క్లిష్టస్థితి

బిషణ్‌పూర్‌రంగాన యుద్ధం జరుగుతోంది

సింహళం, మే 31:—బిషణ్‌పూర్ వుత్తరాన రెండువంతెనల శత్రుసేనలు పడగొట్టడం, టిడ్డింరస్తాన గ్రామాలకై ఘోరతరయుద్ధాలు జరుగుతూండటం, కొహిమారంగాన అరదురాకొండనద్ద ఒక మిత్రసేన కొంచెం పురోగమించగా, మరోసేన గతిలేక తిరోగమించటం కామయాంగ్‌రస్తాను మిత్రసేనలు ఛేదించటం, మిట్కినాయుద్ధం క్లిష్టంగా మారిపోవటం, శత్రుసేనలకు తూర్పునుంచి సహాయంవచ్చే యత్నం కనిపించటం-ఇవీ ఇవాళ యుద్ధవిశేషాలు.

అగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది. బిషణ్‌పూర్ రంగాన మనసేనలు శత్రుసేనల చాలా చోట్ల చుట్టుముట్టి సంహారకార్యమున నిమగ్నమై వున్నయి. శత్రుస్థిరంగులను, ఆయుధ సామగ్రిని వశం చేసుకున్నయి. పాలెల్ ప్రాంతాల మన అగ్రస్థానాలపై శత్రువు జరిపిన పలు తిరుగుదాడులను తిరుగగొట్టాం. ఇంఫాల్ వుత్తరాన మార్పేమీ కనిపించదు కొహిమా ప్రాంగణంలో నాగా గ్రామం సమీపాన మనసేనలు ముందజవేసినయి కొహిమా దక్షిణాన నిన్న మనం కొంత పురోగమించాం. కాని ఇవాళ వాడు గట్టి తిరుగుదాడులు జరిపాడు. వాటన్నిటినీ గూడ తిరుగగొట్టేశాం.

మిట్కినాపై కవియుచున్న స్ట్రిల్వెల్ సేనలు 600 గజాలు ముందడుగు వేసినయి. పట్టణానికి దక్షిణాన, నైరృతిన శత్రువు బలమైన దెబ్బతీశాడు. తీవ్రంగా యుద్ధంచేసి వాణ్ణి తరిమేశాం. బాగా తెరపి ఇవ్వటంవల్ల మనవిమానాలు శత్రుస్థావరాలపై వీరవిహారంచేసి వచ్చినయి. కామయాంగ్-మోగాంగ్ రస్తాను ఛేదించాం. కామయాంగ్ దక్షిణంగా 25 శత్రు శకటాలను, ఆరు మందు గుండు కొలీలను నాశనం చేశాం.

బిషణ్‌పూర్ వుత్తరాన, టిడ్డిం రస్తాన శత్రువు నిస్పృహుడై చాలా పట్టుదలగ ఎదిరిస్తున్నాడు. రోడ్డు పక్కనున్న గ్రామాలకు చెదరు చెదరుగా సేనల తెచ్చి స్థిరంగుల పేలుస్తున్నాడు. మన సేనలపోని వ్యకుండా వుండటానికి భీకరమైన యత్నాలు చేస్తున్నాడు. బిషణ్‌పూర్ వుత్తరాన రెండు వంతెనల నెగరకొట్టేశాడు. చుట్టుపట్ల మంటలేపి ఈ విధ్వంసకార్యాన్ని కొనసాగించాడు. మన టాంకరును ఒకదాన్ని నాశనం చేశాడు. ఇంఫాల్ దక్షిణాన పదిమైళ్లల్లో వున్న ఒక గ్రామంలో శత్రుసంహారక్రమం సాగుతూనేవుంది. 24 మంది శత్రువులైన ఇక్కడనష్టపోయి వుంటారు. ఆగ్రామం వుత్తరాన ఒక కొండపై భారతీయసేనలు స్థావర మేర్పరచుకొని శత్రు తిరుగుదాడులను తిరుగగొట్టినయి. ఈలోపున ఒక గుర్ఖాసేన 33 వ మైలు వద్ద రస్తాను ఛేదించింది. మొత్తం మీద ఇక్కడ తీవ్రంగా యుద్ధం జరుగుతోంది. ఈ సేనే వుత్తరంగా తిరిగి మాయ్‌రాంగ్‌ను పట్టుకుంది.

అ. ప్రె. యుద్ధలేఖకుడు రేమండ్ ఓకెల్లీ ఇల్లా వ్రాస్తున్నాడు: మిట్కినా యుద్ధం క్లిష్టమవుతోంది. ఇకచిండిట్లు గూడా పట్లాశేష్టే వుంది. ఐరావతినదిపై ఇప్పుడేమీ ఆటంకంలేదు. పట్టణంలోని సేనకు శత్రువుసహాయం తెచ్చినాతేపచ్చు. తూర్పునుంచే నదిని దాటించి ఒకసేనను పంపవచ్చు. లేకపోతే ఇంకోదారేలేదు.

ఒక్క నాగాగ్రామంలో ఒకమూల తప్పితే మిగతా కొహిమా అంతా మిత్రవశమే అయింది. కాని పట్టణానికి దక్షిణాన అరాదురా కొండపై వాడు తిష్ఠవేశాడు. ఇక్కడ ఒకపక్క మనసేన కొంత ముందజవేసింది. కాని ఇంకోసేన వెనక్కిరాక తప్పలేదు.

కామయాంగ్ రస్తాను ఛేదించిన మిత్రసేనలు నాల్గుస్థిరంగులను 100 గుర్రాలను ఆయుధసామగ్రిని పట్టుకొన్నారని స్ట్రిల్వెల్ కార్యాలయం ప్రకటన మిట్కినాపై మిత్రసేనం విరుచుకు పడుతున్నవనిగూడా పై ప్రకటన చెబుతోంది.

మహాత్ముడు

మెహరాలీగారిని చూచిరి

బొంబాయి, మే 30:

నేటి సాయంకాలము గాంధి మహాత్ముడు సాంటాక్రజ్ వెళ్లి అచ్చట ఆరోగ్యము బడయుచున్న బొంబాయి మాజీ మేయరు యూసఫ్ మెహరాలీగారిని చూచిరి. మహాత్ముడు మెహరాలీగారితో 15 నిమిషములు గడిపిరి. సాయంకాల సమయమున ఆంగ్లో-హైందవపక్ష నాయకుడగు పార్కరుగారు గాంధిమహాత్ముని సందర్శించిరి. అ. ప్రె.

మహాత్మాగాంధి రక్తపరీక్షచేసి డాక్టరు గజ్జార్, రహమాన్‌గారలు నివేదిక సిద్ధంచేశారు. రక్తపరిస్థితిలో స్వల్పంగా అభివృద్ధి కనుపిస్తున్నదట

సోవియట్ లిగేషను కుటుంబాలు

సోఫియా వదిలివచ్చాయి

ఇస్తాంబుల్, మే 31:

సోఫియాలో యుండిన సోవియటు లిగేషను ఉద్యోగుల భార్యలు పిల్లలు ఇస్తాంబుల్‌కు వచ్చియున్నారు. (రాయిటరు)

లిన్లిత్‌గో ప్రభువు

లండను, మే 30:

ఇండియాలో వైస్రాయిగా పనిచేసిన లార్డు లిన్లిత్‌గో తిరిగి ప్రజాజీవితంలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నాడు. స్కాట్లాండు చర్చి అసెంబ్లీకి అధ్యక్షుడుగా పనిచేయడానికి అంగీకరించాడు. పదవినుంచి విరమించినతర్వాత, లార్డు లిన్లిత్‌గో బైబుల్‌ను శ్రద్ధగా పఠించాడు. బ్రిటనులో పుట్టుకరేటు ఎందుకు తగ్గిపోతున్నదో కూడా పరిశోధించాడు. పుట్టుకరేటు తనదేశంలో పడిపోవడానికి ఒకరుగుడు పిన్నవయస్సులో వివాహంచేయడమేనని లిన్లిత్‌గో కనిపెట్టాడు.

ప్రధాని చర్చిల్ పదప్రయోగం

ఈజిప్షన్ శాసనసభ్యుల ఆక్షేపణ

కైరో, మే 30:

ఈజిప్షను పార్లమెంటు సమావేశంలో ఒక సభ్యుడు బ్రిటిష్ ప్రధాని గ్రీస్ ప్రధానికి పంపిన సందేశంలో ఈజిప్టు గురించి చెప్పిన ఒక మాటను తాను తప్పపడుతున్నట్లు తెలియజేశాడు.

చర్చిల్ గ్రీస్ ప్రధాని పాపెండ్రుకోకు ఇలా ఒక సందేశం పంపించాడు: "ఈజిప్షను ప్రభుత్వంతో యుద్ధసమయంలో కూడా సత్సంబంధాలను పాటించగలిగాము. జర్మను, ఇటాలియను ముట్టడుల నుంచి ఈజిప్టును మనం రక్షించాము."

బ్రిటిషుప్రధాని మనలను రక్షించినట్లుగా మాట్లాడాడు. దాని అంతరార్థం బ్రిటను ఈజిప్టును ఇప్పటికీ "రక్షణ రాజ్యంగా" (ప్రొటెక్టరేట్‌గా) భావిస్తున్నదన్నమాట అని శాసనసభ్యుడు అభిప్రాయపడ్డాడు. బ్రిటిషు ప్రధాని సందేశంలోని ఈ వాక్యం "సందిగ్ధంగానూ, దురభిప్రాయానికి దారితీసేదిగానూ", వున్నదని ఈజిప్షన్ ప్రభుత్వం బ్రిటిషు రాయబారికి తెలియజేసినట్లు నహాస్ పాషా సమాధానం చెప్పాడు.

ఐర్లెండులో ఎన్నికలు

డీవెలరాకు మెజార్టీవచ్చే అవకాశం

డబ్లిన్, మే 31:

ఐర్లెండులో శాసనసభ ఎన్నికలు ఈరోజు జరిగినవి. వోట్లు ఇచ్చినవారిసంఖ్య తక్కువగానే వుంటుందని అంటున్నారు. బహుశా మొత్తం వోటర్లలో నూటికి 50 వంతు కంటె ఎక్కువమంది వోట్లు ఇచ్చివుండరు.

మోటారుకార్లను నిషేధం కారణంగా ఉపయోగించడానికి కిట్లేగా పోయింది కాబట్టి, కోచీబండ్లు, గాడీలు లాగే బండ్లను ఉపయోగించవలసి వచ్చింది.

మొత్తంమీద పోటీ ఇంచుమించు సరిసమానంగా వుంటుందనీ, స్వతంత్రపక్షం వారు కొద్దిమెజార్టీతో గెలవవచ్చుననీ చాలామంది అభిప్రాయ పడుతున్నారు

గాంధి-జిన్నా ఒడంబడిక

పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షుని ప్రకటన

లాహోరు, మే 31:

"నాతి దీర్ఘకాలంలో గాంధి-జిన్నా ఒడంబడిక కుదిరిందని వార్తలంటే నేను ఆశ్చర్యపడను" అని పంజాబు ముస్లింలీగ్ అధ్యక్షుడు మామ్దోట్ నవాబ్ నేడు ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో అన్నాడు. హిందూ ముస్లిం సమస్యా పరిష్కారానికి నేడు అవసరమైనది గాంధి-జిన్నా సమాధానం అనీ, పాకిస్తాను సూత్రాన్ని ఆమోదించడమే అందుకు సరియైన మార్గమనీ ఆయన సూచించాడు.

పంజాబులో పరిస్థితి గురించి ఆయన ఇలా అన్నాడు: "అసెంబ్లీలోని ముస్లిం సభ్యులు ఇక లీగులోనైనా చేరాలి, లేక యూనియనిస్టు పార్టీకైనా చెందాలి. ఉభయత్ర వుండడానికి వీల్లేదు."

గాంధీ-జిన్నా

సమావేశంగూర్చి ముస్లిం పత్రికల ఆతురత

బొంబాయి, మే 30:

గాంధిమహాత్ముడు ముస్లింలీగు అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నాగారికి గడచిన సంవత్సరం వ్రాసిన ఉత్తరము యొక్క ప్రతి బయలైనది మొదలు ఇరువురు నాయకులు ఎట్లయినను కలుసుకుంటే బాగుండు నని కొన్ని ముసల్మానుపత్రికలు ఇంకను తలంచుచున్నవి. ఆగాఖానుగారి అనుచరులను ఇస్మాయిలీ కోజాల పత్రికయను "ఇస్మాయిలీ" పత్రిక గూడ ఇరువురు నాయకుల సంభాషణ అవసరమని హెచ్చరించుచున్నది. (స్వకీయ విలేఖరి)

తుంగభద్ర నీటిపంపకం

అపోహలువద్దని నైజాంప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, (డక్కను) మే 30:

తుంగభద్ర నీటి పంపకంలో మద్రాసు, నైజాం ప్రభుత్వాలకు ఒడంబడిక జరిగిందన్న వార్తపై వ్యాప్తమైన అభిప్రాయాలు సత్యవిరుద్ధములని అంటూ, నైజాం ప్రభుత్వం ఈ విధంగా ఒక ప్రకటన గావిస్తున్నది:

"మదరాసు ప్రభుత్వ ప్రతినిధులుగా అన్వయిజరు రామమూర్తిగారు, చీఫ్ ఇంజనీరు గారు త్వరలో హైదరాబాద్ వస్తున్నారు. నైజాం ప్రభుత్వపక్షాన నవాబ్ అలీజంగ్ బహదూర్‌గారు వారితో ఇష్టాగోష్ఠిగా ఈవిషయమై చర్చలు జరుపుతారు. చెప్పకలసిన సంగతులన్నీ మద్రాస్ ప్రభుత్వ ప్రతినిధులకు చెప్పవలసిందనిన్నీ, నైజాంప్రభుత్వ దృష్ట్యా ముఖ్యమైన విషయాన్ని గమనంలో వుంచుకోవలసిందనిన్నీ నవాబ్ అలీజంగ్ బహదూర్‌గారిని నైజాం ప్రభుత్వం కోరింది. నైజాం ప్రభుత్వం ఈ విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధచేయడంలేదు. పైని చెప్పిన చర్చలను గురించి ఎప్పటికప్పుడు తమకు వర్తమానం అందేటందుకుగాను, రామమూర్తిగారితో సన్నిహిత సంబంధం వుండేటందుకుగాను కార్యవర్గంవారు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

"ఇష్టాగోష్ఠి చర్చలలో ఏదైనా ఒక ఒడంబడిక కుదిరినప్పటికీ, నైజాం ప్రభుత్వము దానిని ఆమోదించేటంతవరకు, అది భావ్యంకాదు. నైజాంరాజ్యానికి ముఖ్యమైన విషయాలను ప్రభుత్వం సంపూర్ణంగా సంరక్షిస్తున్నదని ప్రజలు విశ్వసించవచ్చును.

హైదరాబాదు ఉద్యోగి రాజీనామా

నవాబ్ అలీ నవాబు జంగ్‌గారు తుంగభద్ర ప్రాజెక్టు కమిటీనుండి రాజీనామా పెట్టటానికి కారణం స్కీము పరిష్కారం పట్ల ఆయనకు గల అసంతృప్తి అని కొన్ని పత్రికలలో ప్రకటించబడిన సంగతి నిజం కాదనిన్నీ కారణాంతరాల వల్ల వారు కమిటీనుంచి తొలగినారనీ యునైటెడు ప్రెసు విలేఖరి తెలియజేస్తున్నాడు. వచ్చే నెలలో హైదరాబాదులో స్కీము సుగురించి సంప్రదింపులు జరుగుతాయని కూడా తెలుస్తున్నదట.



WANTED

WANTED (1) A HISTORY OR Geography B, Ed. or L. T. (2) Secondary grade assistant. (3) Y. M. C. A. Physical training instructor for the newly opened Ryots High School, Allagadda. apply:—correspondent.

అమ్మకం

టైప్‌రైటింగ్ యింజన్, డికార్టి కేటర్లు 2, జల్లెడ, వైసుమిల్లువగైరాలు, యిరుప సెడ్డు కప్పు. వివరములకు, ఆర్. తిప్పారెడ్డి, రాయచోటి, కడపజిల్లా.

టూరింగ్ టాకీసెట్టు

అపూర్వమైన అవకాశం. పూర్తిపరికరాలు గల టూరింగ్‌టాకీ, ప్రతివిషయంలో ఆధునికమైనది. ప్రత్యేకఆవరు సెట్టు రు. 25,000. వివరములకు, బాక్సునెం.661, c/oఆంధ్రపత్రిక, మద్రాసు.

ప్రకటన

శ్రీ కుందేరు సత్యనారాయణ, గోపు శేషావతారంగార్లు ఖరీదు చేసిన నెల్లూరుజిల్లా ఉదయగిరితాలూకా వింజమూరు యెస్టేటులోని యెస్టేటువారి ఆధీనంలోనున్న కొన్ని భూములు ది 3-6-44 లగాయతు 8-6-44 వరకు నజరానా తీసుకొని సాలీయానా శిస్తు చెల్లించుషరతుతో జిరాయతీకి యివ్వబడును. గాన కావలసిన వారు వింజమూరుగ్రామం వచ్చి యేర్పాటు చేసుకొనవచ్చును. కావలిస్టేషనులో దిగి బస్సుపైన వింజమూరు రావలెను.

మకాం, వింజమూరు. | ఉప్పలూరు రామారావు, 29—5—44.

నోటీసు

ఇందువల్ల అందరికిన్ని తెలియ చేయనమేమనగా చిత్తూరు డి॥ పుత్తూరు సబు డి॥ పల్లిపట్టు తాలూకా కత్తిరిపల్లె గ్రామములోయుండు చనిపోయిన ఎల్లప్ప రెడ్డిగారిభార్య ముసెమ్మకు సి॥ ఎల్లప్పరెడ్డిగారి ఎస్టేటులో (Life interest) జీవజీవ పర్యంతం అనుభవించే హక్కుతప్ప, ఏవిధమైన పరాధీనము చేయుటకు అవశ్యముగాని హక్కుగాని లేదు. ఎవరైనా ఆమెవద్ద నుంచి పరాధీనము చేసుకొన్నఎడల అది చెల్లనేరదు. (Reversioner) అనంతర వార్సుఅయిన క్రింద సంతకము చేసియుండు వారిని బద్ధపరచదు.

కత్తిరివ. లైవ్వల్లవబుతాలూకా 20—5—44. | ఇట్లు, చంద్రగిరి మునిరెడ్డి,

ప్రకటన

ఇందుమూలమున తెలియజేయున దేమనగా, మాజాయింటుకుటుంబమునకు చెందిన మేము ముప్పురుసోదరులము కటారి సుబ్బయ్యగారు కటారి నాగభూషణం, కటారి వీరయ్య చాలకాలమునుండి వివిధ వ్యాపారములను చేయుచున్నాము. కుటుంబ జేష్ఠులుగ మాసమిష్టివ్యాపారవ్యవహారములను నిర్వహించుచున్న మాఅన్న శ్రీ సుబ్బయ్యగారు మూర్ఛవ్యాధితో బాధపడుచుండిరి. 17-10-42 నుండి యీవ్యాధి ఉన్మాదములోనికి మారుటచే మాసమిష్టివ్యాపారములను, ఆస్థులను మేనేజిచేయుటకు తగిన మనస్థితి తుము గోల్పోయియుండిరి. గాన తదాది వారు గావించిన ఎవ్విధమైన వ్యవహారములు గాని యికముందు జరుపబోవు వ్యవహారములు గాని మా జాయింటుకుటుంబమునకు జెందిన మస్తునుగాని సుబ్బయ్యగారి యితర వారసులనుగాని బైండు చేయజాలవనియు, సుబ్బయ్యగారితో వ్యవహరించువారు వారి స్వంతబాధ్యతపై చేసుకొనవలసేగాని మస్తు బాధింపనేరదనియు యిందుమూలముగ తెలియజేయడమైనది.

(సం.) కటారి నాగభూషణం, నుడివాడ, 27-5-44.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాచికి

ఘనసారపంచిని
ఎరుపు, పసిమి, తెలుపుగల శగలు. మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
కుదరాను (రాంచి):—7, సీనుమొదలియారు, జార్జిటౌన్, పెద్దటాకీస్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి 1944 సం॥ జూన్ 1 గురువారం

శు॥ దశమి రా 10 2 తర్వాత పూర్తి వర్జ్యం ప 3-39 మొ 5-24 కు.

శు॥ ఏకాదశి జూన్ 2 శుక్రవారం

శు॥ ఏ రా 11 32 మ ఉ 8-47 వర్జ్యం సా 5-28 మొ 7-12 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి గురువారము

ప్రపంచశాంతిరక్షణ సంస్థ

సంగ్రామానంతరము ప్రపంచ శాంతిరక్షణకొరకొక అంతర్జాతీయ సంస్థ అవసర మను విషయమున మిత్రనాయకులయం దించుమించు సంపూర్ణమగు ఏకీభావము గలదని చెప్పవచ్చును. గత మహాసంగ్రామానంతర మే ఇట్టి సంస్థ నెలకొల్పబడియున్నచో, ఇంత త్వరలో మరల ప్రపంచ మీ రెండవ సంగ్రామ జ్వాలలకు గురియై యుండుట సందియము. అందుచే ప్రపంచశాంతికాంక్షించు వారిలో చాలమంది ఇకనైనను, అట్టిసంస్థను నెలకొల్పుకొనవలె నని తలంచుట సహజము. కనుక, నీ విషయమై సంప్రదింపుల సాగించుటకు అమెరికాసిద్ధముగనున్నదనియు బ్రిటను రష్యా చైనా ప్రభుత్వముల నిందు కాహ్వానించుచుంటి మనియు కార్డెలు హుల్లుగారు గావించిన ప్రకటన మిత్రదేశముల కెంతయు సంతృప్తి గల్గించుట నిశ్చయము.

చర్చిలు ప్రధాని కామన్సు సభయం దిటీవల ప్రసంగించుచు, ఇట్టి అంతర్జాతీయ సంస్థను నెలకొల్పు టవసర మని వెల్లడించెను. వెనుక మిత్రనాయకత్రయము సమావేశమైనపుడే సోవియటు ప్రభుత్వ మిట్టి సూచనను గావించెనని హుల్లుగారు దెలుపుచున్నారు. కనుక సోవియటురష్యా గూడ, ఇట్టి అంతర్జాతీయ సంస్థను నెలకొల్పు సూత్రము నంగీకరించు నని యే భావింపవచ్చును. ఈ మూడు పెద్దరాజ్యములును అంగీకరించిన సూత్రమును చైనా అంగీకరింపదని తలంచుట కెట్టి కారణమును గనుపింపదు. కనుక రాబోవు మిత్రరాజ్య సమావేశమున నీవిషయమై ఎక్కువ భిన్నాభిప్రాయములుండు నని తలంప నక్కరలేదు.

కాని, సిద్ధాంతమునం దిట్టి అంతర్జాతీయ సంస్థ సులభసాధ్యముగ గనుపించినను ఆచరణయందు ప్రబలమగు ఆటంకములు లేకపోలేదు; బలవంతము లగు పెద్దరాజ్యము లీ సంస్థను తమ ప్రాబల్యమునం దుంచుకొని, దుర్బలజాతుల నణచి యుంచుటకును, ప్రపంచమున తమ ఆధిపత్యమును విస్తరింపచేసుకొనుటకు నుపయోగించుకొన వచ్చునను అనుమానము వీనిలో ముఖ్యమైనది. సంగ్రామానంతరము, సైనికనౌకా విమాన బలములయందును పారిశ్రామిక సంపత్తియందును అమెరికా అగ్రస్థానము వహించు నని ప్రతివారికి తెలిసినదే. అమెరికను పారిశ్రామికులును ధనికులును, ఈ ప్రాబల్యమును, తమ వాణిజ్యాభివృద్ధికని, ఆర్థికరాజకీయాధిపత్యమును సాధించుకొనుటకును వినియోగించుకొనెదరని ఇతరులు తలంచుట తప్పుగాదు.

రెండువందలయేండ్లుగా ఇంతవరకును ప్రపంచాధిపత్యమును చలాయించుచున్న, బ్రిటను తన పలుకుబడి అదృశ్యమైపోవుచుండ చూచుచు నూరకొనుట సందియము. ఇట్టి మహద్దశా విపర్యయముల సహింపక తప్పదనియు కాలగతి ననుసరించి ఆంగ్లజాతిగూడ ఈ మార్పును సహించవలెననియు ఆంగ్లతత్వవేత్త యగు బెర్ట్రండు రస్సెల్‌గారు తన చేళీయులకు హితవొసగెను వాస్తవిక పరిజ్ఞాను లగు ఆంగ్ల రాజనీతిజ్ఞులీ హితవు ననుసరించక గత్యంతరము లేదని గుర్తించి ననుసాధ్య మగు నంతవరకు, ప్రపంచ దేశములపై తమ ఆధిపత్యమును సంరక్షించి యథాపూర్వముగ చలాయించుటకు ప్రయత్నింపక మానరు. మరి కొన్ని సంవత్సరముల వరకును, పునర్నిర్మాణ కార్యములందు నిమగ్నమై యుండు సోవియటురష్యా శాంతిరక్షణయం దాసక్తమై యున్నను, ఐరోపా ఆసియా దేశముల లో తన పలుకుబడిని వ్యాపింపచేసుకొనుటకు అవకాశముల వదలుకొనుట కిచ్ఛగించుట సందియము.

బలవత్తరము లగు నీ రాజ్యముల చేతులలో, అంతర్జాతీయ సంస్థలు కీలుబొమ్మలుగ నున్నంతవరకు చిన్న రాజ్యములకును, దుర్బలజాతులకును స్వాతంత్ర్యసౌఖ్యములుండవు. ప్రపంచమున నిజ మగు శాంతి యుండదు. బలవత్తర మగు రాజ్యములు, దుర్బల జాతుల పీడించుట మాని, ప్రతిజాతియొక్క స్వాతంత్ర్యమును అంగీకరించి గౌరవించినపుడే, ఇట్టి అంతర్జాతీయ సంస్థలు, శాంతిసాధకములు కాగలవు. బ్రిటను, అమెరికా రష్యాలు ఈ సిద్ధాంతమును శత్రురాజ్యములపట్ల నేగాక స్వానుస్థానమున గూడ ఎంతవరకు గౌరవించుటకు సిద్ధముగ నున్నవి? పెద్దరాజ్యములు, చిన్నజాతుల స్వాతంత్ర్యము నంగీకరించి, వానికి గూడ సరిసమాన మగు స్థానము నొసగువర కిట్టి సంస్థలు స్థిర మగు శాంతిసాధకము లగుట సందియము.

యుద్ధానంతరం వరిపంట

నూటికి 30 వంతుల పెరుగుదల

న్యూఢిల్లీ, మే 29:

వరిపంటలో నూటికి 30 వంతులు, గోధుమపంటలో నూటికి 50 వంతులు పెరుగుదల వుంటుం దని మాజీస్వరసాయకమిషనర్ డాక్టర్ బర్న్స్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశాడు. మేలురకం విత్తనాలతో నారుపోసినూటికి 5 వంతులు, ఎరువుల మూలంగా 20 వంతులు, నీటిను పోగొట్టినందువల్ల మరి అయిదు వంతులు గోధుమపంటలో హెచ్చింపు వుంటుందని బర్న్స్ అంచనా.

ఇతర పప్పుధాన్యాలు, ఆముదాలు వేరుసెనగ వగైరా, పొగాకు, పండ్లు, కాయగూరలు, ప్రత్తి, జనుము, చెఱుకు, బంగాళాదుంపలు ఇవన్నీ కూడా ఎక్కువగానే పంటకు వస్తవని ఆయన అభిప్రాయం. బొన్నపంట నూటికి 20 వంతులు అధికం అవుతుం దనికూడా ఆయన చెప్పాడు.

భూమికి నిస్సత్తువ పోగొట్టి రైతుకు దారిద్ర్యం పోగొట్టడానికి సంకల్పించవలెనని డాక్టరు బర్న్స్ తెలియజేశాడు.

వ్యవసాయంలో యంత్రపరికరములు వినియోగపడితే జనానికి చాలామందికి నిరుద్యోగంసంభవిస్తుం దనే మాట కేవలం భ్రమ అని డాక్టరు బర్న్స్ ప్రకటించాడు. వ్యవసాయంగా ఏ మహాయత్నానికి పూనుకొన్న పటికీ, సోవియట్ రష్యా వ్యవసాయక్రమణాళిక పరిశీలింపదగినదని ఆయన తెలియజేశాడు.

చరఖాసంఘ కార్యదర్శి అరెస్టు

లాహోరు, మే 30:

గత ఫిబ్రవరిలో పెషావరునుండి విడుదలైన పిమాటు విధింపబడిన నియమముల నుల్లంఘించినందులకుగాను పంజాబు అ. భా. చరఖాసంఘకార్యదర్శి లాలా పృథ్వీచంద్ నాయకుగారు 1944 సం॥పు డిటెన్షను ఆఫ్ డిటెన్షన్ ఆర్డినెన్సు ననుసరించి అరెస్టుకాబడిరి. అ. ప్రే.

బొంబయిఅగ్నిప్రమాద బాధితులకు సహాయం

బ్లాక్‌మార్కెట్ సొత్తుకు నష్టపరిహారం లేదు

బొంబయి, మే 30:

బొంబయి ప్రేయుడు అగ్నిప్రమాదాలలో నష్టమైన బ్లాక్‌మార్కెట్ (దొంగ నిల్వ) సొత్తులకు నష్టపరిహారం ఏమీ ఇవ్వబడదని తెలుస్తున్నది.

పనిచేయడానికి వీలులేకుండా పోయేటట్లు గాయాలైనవారికి ప్రమాదంలో మరణించినవారికి ఈ విధంగా పరిహారం ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. 20 రూపాయల జీతం తీసేవారికి పూర్తిగా గాయపడితే 900 మరణిస్తే 1300 రూపాయలు పరిహారం. ఆదేవిధంగా నెలజీతం గానీ, లేక నెల సగటు ఆదాయం 20 రూపాయలకు మించి 2,000 రూపాయల వరకు గల వారందరి కేసుల్లోనూ ఇతోధికంగా పరిహారంఇస్తారు. 60 రూపాయల జీతంతీసే వ్యక్తి కేసులో మరణ పరిహారం 3,800 ఇస్తారు. 200 రూపాయల జీతం తీసేవారికి మరణ పరిహారం 7,400 పూర్తిగా గాయపడితే 5200 రూపాయలు ఇస్తారు.

పత్రికారచయితలకు కఠినశిక్షల విధింపు

డిటెన్యూల సంగతి ప్రకటించనందుకు

నాగపూర్, మే 30:

'హితవాద' 'నాగపూర్ టైమ్స్' పత్రికలపైని కేసులలో నేడు అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు, జబ్బల్పూరు విలేఖరికి, 'హితవాద' న్యూస్ ఎడిటరు, 'నాగపూర్ టైమ్స్' ఎడిటరు పబ్లిషరుగార్లకు కఠిన శిక్షలు విధిస్తూ నేడు తీర్పుచెప్పాడు.

హితవాద న్యూస్ ఎడిటరు' ఘోష్‌గారికి 200 రూపాయల జుల్మానా, కట్టకపోతే 4 నెలల కఠినశిక్ష, 'నాగపూరు టైమ్స్' ఎడిటరు కనెట్కారు, పబ్లిషరు డూబేగార్లకు చెరి 300 రూపాయల జుల్మానా, చెల్లించకపోతే 6 నెలల కఠినశిక్ష విధించబడినది. వీరికిగాక, 'నాగపూరు టైమ్స్' సహాయ సంపాదకుడగు పారిహార్‌గారికి 100 రూపాయల జుల్మానా, కట్టకపోతే 2 నెలల కఠినశిక్ష విధించబడినది.

'హితవాద' కేసులో జబ్బల్పూర్ విలేఖరి నరాణ్‌గారికి 400 రూపాయల జరిమానా కట్టకపోతే 8 నెలల కఠినశిక్ష విధించబడినది. 'నాగపూరు టైమ్సు' కేసులో ఈయనకు 500 రూపాయల జుల్మానా చెల్లించకపోతే 6 నెలల కఠినశిక్ష విధించబడినది. నరాణ్‌గారు ముఖ్యుడైన నేరస్థుడు గనక ఆయన తీవ్రమైన శిక్షకు పాత్రుడని మేజస్ట్రేటు చెప్పాడు.

కనెట్కార్ తప్ప ముద్దాయి లందరు జరిమానాలు చెల్లించినట్లే. కనెట్కార్‌గారు జైలుకువెళ్లారు. జరిమానాలను కొందరు అప్పుడే చెల్లించారు. కొందరు వ్యవధి కావాలని అడిగారు.

పొంబివుండి గవర్నమెంటు రహస్యాలను తెలుసుకుని బయట పెట్టవలెనని తలచే జర్నలిస్టుల వైఖరిని కఠినశిక్షల విధింపు మూలంగా అరికట్టవలెనని తీర్పులో మేజస్ట్రేట్ రిమార్కుచేశాడు. జబ్బల్‌పూర్ జైలులోని డిటెన్యూలనుగురించి 'హితవాద' 'నాగపూర్ టైమ్సు' పత్రికలు జబల్పూరు విలేఖరిపంపిన ఒక వార్తను ప్రకటించినందుకై ఈ కేసులు పెట్టబడినవి.

'హితవాద' సంపాదకులు ఎ. డి. మణిగారు, 'నాగపూరుటైమ్స్' మేనేజింగ్ ఎడిటరు ఎ సి. చక్లగారు ఈ వార్తా ప్రకటనలో జాప్యతవహించనందున వారు నిర్దోషులని మేజస్ట్రేటు నిర్ణయించాడు.

బందిపోటులో నలుగురి మరణము

పాట్నా, మే 30:

అయుధపాణులగు బందిపోటు దొంగలు మాంఘీరుజిల్లా, బీగమ్ రాయ్ సబ్‌డివిజను, అంబారాయ్‌పూరు గ్రామమునందలి ఒక వితంతువు గృహముపై దాడి గావించిరి. దొంగలను ప్రతిఘటించు ప్రయత్నమున ఆ వితంతువు, ఇంటిలోనున్న మరి ముగ్గురు ప్రాణములను గోల్పోయిరి. దొంగలు కొంత ద్రవ్యముతో తప్పించుకొని పోయిరి. అ. ప్రే.

డిఫెన్సు కౌన్సిలు సభ్యుల పునరాగమనము

కరాచీ, మే 30:

గత మాసము మధ్యప్రాచ్యమునకు వెళ్లియుండిన ఇండియన్ నేషనల్ డిఫెన్సు కౌన్సిలు సభ్యులు గౌ॥ సయ్యద్ మీరా మహమ్మద్ షా (సింధు ఎసెంబ్లీ స్పీకరు) సర్దార్ నేనీహాల్‌సింగు, పండిత రాజ్‌నాథ్ కుంజ్రూ, ప్రొ॥ అహమ్మద్‌గారలు నేడు భారతదేశమునకు తిరిగివచ్చిరి. మధ్యప్రాచ్య పర్యటనములో వీరు భారతసైనికులను తనిఖీచేసి, భారతదేశ పరిస్థితులను వారి కెరింగించిరి. (అ. ప్రే.)

శాసనసభ అవరణలో అదనపు పోలీసులు

బెంగాలు ఎసెంబ్లీలో చర్చ

కలకత్తా, మే 31:

బెంగాలు ఎసెంబ్లీ ఆవరణలో అదనపు పోలీసు బందోబస్తుగూర్చి గతసాయంత్రము ఎసెంబ్లీసభలో కొంతచర్చ జరిగెను.

మే 25 వ తేదీన అల్లకల్లోలము జరిగి నమిదట సభ మొదటిహారి నిన్నసమావేశమయ్యెను. సభ ప్రారంభం కాగానే ఎసెంబ్లీ ఆవరణలో పోలీసులున్న విషయమును ప్రభుత్వ ప్రతిపక్షవర్గసభ్యుడొకడు అధ్యక్షునిగమనమునకు తెచ్చెను. ఈపోలీసు దళమును రప్పించుటకు బాధ్యులెవ్వరో ఆతడు తెలియగోరెను.

"ఇందు విషయమై నాకేమియు తెలియదు. అదనపు పోలీసులను నియమింపవలసిన అవసర మేమియు నాకు కనబడుట లేదు. ఐనను అడిగి కనుగొని సభవారికి, తెలియజేసెదను" అని అధ్యక్షుడు చెప్పెను.

ప్రశ్నోత్తరము లైనమీదట స్పీకరు ప్రకటనగావించుచు 'పోలీసు కమిషనరు ఉత్తరువుల ననుసరించి భవనము చెలుపల అదనపు పోలీసులు నియమింపబడి రనిన్నీ, భవనములో మామూలు సంఖ్యయే వుంచబడెననిన్నీ నాకు తెలియజేయబడినది' అని చెప్పెను. (అ. ప్రే.)

శాసనసభలో గొడవ

కలకత్తా, మే 30:

సెకండరీ ఎడ్యుకేషన్ (విద్య) బిల్లుపై చర్చ సాగించేందుకు ఈవేళ శాసనసభ సమావేశ మయ్యేసరికి, నిజబర్లు పొర్లబడి వచ్చారు. నూత్న ఆగంతుకులలో అనేకమంది స్త్రీలుండిరి.

ప్రశ్నోత్తరాల సమయంలో, రాజీనామా ఇచ్చిన పార్లమెంటరీ కార్యదర్శి ఎ. సి. కుమార్‌గారు ప్రతిపక్షవర్గంలో వచ్చి కూర్చున్నారు.

మొన్న మే 25 వ తేదీన జరిగిన గలభాలో, చర్చ ఆపివసంగతి వినిపించలేదనీ ప్రతిపాదన నెగ్గినట్లు స్పీకరు ప్రకటించినమాట ఏపక్షంవారికీ వినబడలేదనీ ప్రతిపక్షవర్గం ఒకఆభ్యంతరం లేవదీసింది. ప్రభుత్వపక్షపాదంకూడా విని, తన నిర్ణయం తెలియజేస్తానని స్పీకర్ అన్నాడు. సభ తేపటికి వాయిదా పడింది

బెంగాలు విద్యావిధానపుబిల్లువల్ల ప్రమాదం

కలకత్తా, మే 30:

బెంగాల్ మిత్రమపక్షసభ్యత్వానికీ, పార్లమెంటరీ కార్యదర్శి పదవికీ రాజీనామా ఇచ్చిన అతుల్‌చంద్రకుమార్‌గారు ఒక ప్రకటనద్వారా ఇలా తెలియజేస్తున్నాడు. 'నా రాజీనామాకు సత్వర కారణం బెంగాల్ సెకండరీ విద్యావిధానపు బిల్లే. ఈ బిల్లు హిందువులను, ముస్లిములను చీలదీస్తుంది కాబట్టి సమర్థించను.'

శరత్‌బోసును స్వరాష్ట్రానికి తీసుకురావాలనీ, రాజకీయఖయిదీల విడుదల సత్యంగా చకచకా జరగడంలేదనీకూడా అతుల్‌కుమార్‌గారు తెలుపుచున్నారు

డా॥ రాయ్‌గారికి డాక్టరు పట్టము

కలకత్తా, మే 29:

కలకత్తా విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షుడుగా నుండిన డా॥ బి. సి. రాయ్‌గారికి డాక్టర్ ఆఫ్ సైన్సు గౌరవపట్టము నొసంగుటకు సదరు విశ్వవిద్యాలయ ప్రత్యేక పట్టప్రదానసభ జూన్ 12 తేదీన దర్బారుగా హాలులో జరుగును (అ. ప్రే)

గుంటూరు స్త్రీల కళాశాల

పురపాలకసంఘసభ్యుల తీర్మానం

గుంటూరు, మే 31: గుంటూరు పురపాలకసంఘ ఉపాధ్యక్షులు పొత్తూరు వెంకటప్పయ్య, పంగులూరు తల్పగాయిగార్లు మరి 20 మంది పురపాలక సంఘసభ్యులు, యుద్ధానంతరంవరకు మునిసిపల్ స్త్రీల కళాశాల ప్రారంభమును ఆపవలయు ననే విషయాన్ని చర్చించడానికి పురపాలక సంఘ ప్రత్యేకసమావేశాన్ని పిలవాల్సిందంటూ అధ్యక్షులు జాలయ్యశ్రేష్ఠిగారికి రిక్విజిషను పంపినారు.

కళాశాల లేపు తెలుపబడవలయును. ప్రిన్సిపాల్ నియామకం నేడోరేపో జరుగుతుంది.

పై తీర్మానాన్ని గమనించి ఉద్యోగ నియామక కమిటీవారు ప్రిన్సిపాలు నియామకమును చేయలేదు. ఇదివరకు కార్యక్రమం ప్రకారం ప్రిన్సిపాలు నియామకం నేడు జరుగవలసివుంది. (స్వ. వి.)

తెనాలిలో స్త్రీ హత్య - ముద్దాయి విడుదల

తెనాలి, మే 29:

తెనాలిలో లోగడ జరిగిన స్త్రీహత్య సందర్భంలో అరెస్టుచేయబడిన దేవినేని పున్నయ్యపైన పోలీసువారు పెట్టిన కేసులో ప్రాసిక్యూషను విచారణలో కేసు రుజువు కానందున ముద్దాయి యగు దేవినేని పున్నయ్యను తెనాలి సబ్ మేజిస్ట్రేటుగారు విడుదల గావించిరి. స్వ. వి.

జర్మనీపై విమానదాడులు

అత్యధికసంఖ్య అమెరికా విమానాలు పాల్గొన్నవి

లండను, మే 30:

అమెరికా వైమానిక ప్రకటన తెలుపుచున్నది: అనేక గాలికోట విమానాలు లిబరేటరు విమానాలు 1200 పోరాటవిమానాల సహాయ్యంతో వెళ్లి జర్మనీలో మూడు వైమానిక ఫాక్టరీలను, ఆరువిమానాశ్రయాలను, బెల్జియము ఫ్రాన్సులలో 3 రైల్వేయార్డులను, పాస్ డి కలే ప్రాంతంలో సైనికలక్ష్యాలను యీ దినం బాంబుచేసి వచ్చినవి. మరికొన్ని అమెరికా విమానాలు, కొన్ని బ్రిటిషు విమానాలు, కొన్ని బ్రిటిషు విమానాలు, డాసాల్ట్ ఉల్పు విమానోత్పత్తి ఫాక్టరీపై బెబ్బతీశాయి. మన పోరాట విమానాలు, 58 శత్రు విమానాలను క్రిందికి కూల్చెను మనవి 11 బాంబర్లు, 9 పోరాటవిమానాలు తప్పిపోయినవి. (రాయిటరు)

ఇటలీ యుద్ధం

1-వ పేజీ తరువాయి

జర్మన్ వార్తా సంఘం ఇల్లా చెబుతోంది: "వాటికన్ నగర ద్వారాలన్నీ మూసివేయబడినయి. స్విస్‌గార్డులసంఖ్య రెట్టింపు చేయబడింది."

లిరీనదిని లంఘించిన సేనలు

మిత్ర అధికారప్రకటన ఇటుల తెలుపుతోంది: అష్టమసేనాదళాలు లిరీనదిని దాటుతున్నయి. కొన్ని సేనలు అప్పుడే దాటి రోం రస్తాను పట్టినయి. వెలెట్రి నైరృతిన పంచమసేనకు తీవ్రమైన ప్రతిఘటన తగులుతోంది. అయినా ఆ దళం కొంత పురోగమించింది. ఇంతవరకు 3500 శత్రువులను ఖైదీలుగ పట్టుకొంది. న్యూజిలాండు సేనలు బెల్మాంటె ఉత్తరాన ఒక శత్రుబల స్థావరాన్ని చేజిక్కించుకొన్నాయి.

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఈ విధంగా వ్రాస్తున్నాడు: రోం ముందర 26 మైళ్ల పొడుగున కెస్సెల్‌రింగ్ తన వ్యూహాన్ని తీర్చాడు. ఇక్కడ ఘోరమైన టాంకుయుద్ధాలు, ఫిరంగి యుద్ధాలు జరుగుతున్నయి. వాల్మంటోన్ వెల్లెట్రికోటలు కాంపోజెమినీదాకా శత్రువులు మంచి పకడబందుగా సన్నాహాలు చేస్తున్నారు. ఎంతచేసినా కొంచెం కొంచెం సందుచేసుకొని మిత్రసేనలు ముందంజ సాగిస్తూనే వున్నయి. అల్బాను కొండల్లో జరిగే యుద్ధధ్వనులు రోంనగరంలో వినిపిస్తున్నయి. బెల్మంటె ఈశాన్యాన మెల్వానదీ తీరపట్టమైన పిచినిస్కో మిత్రవశమైంది. ఈ పట్టణం 7 వేల అడుగుల ఎత్తుకొండ మీద వుంది.

సోమవారం వాల్మెట్రిప్రాంతాన ఒక శత్రు తిరుగుదాడి తిరుగగొట్టబడింది. శత్రు ఫిరంగులు ప్రచండంగా ఎగిరిపడుతున్నయి. ఇక్కడ గోరింగుసేన పనిచేస్తోంది. అష్టమదళం ఆర్పిపట్టాన్ని ప్రవేశించినది. మాంటెగ్రాండ్, మాంటెపికలా కొండలను పట్టుకొన్నయి. సోరాప్రాంతాలకు వచ్చినయి ప్రాంచినేనలు పాఫీసు ప్రతిఘటన లేకుండా చేజిక్కించుకున్నయి. పంచమసేన ప్రసెక్కిని పట్టుకొని మూడుమైళ్లు ముందుకు పోయింది.

ఆల్బన్ శ్రేణుల శిఖరాలనుంచి కెస్సెల్‌రింగ్ సుంజ్జవర్గం పురిపిస్తున్నాడు. వాల్మంటోన్ రంగంలో అగ్నివర్షం మరీ విపరీతంగా వుంది. వెలెట్రి లనూవియోల ప్రాంతాల అమెరికను సేనలు 4 మైళ్ళు పశ్చిమంగా ముందుకుపోయినయి. తీర ప్రాంతాన మోలటానదీ తీరాన బ్రిటిషు సేనలు తమ బలప్రదర్శనం చేస్తున్నయి. కౌరసిటోరస్తా పశ్చిమాన శిక్షవేసినయి. ఆర్టెనా పుత్తరాన మిత్రబలాల తట్టుకోలేక శత్రువు తన రాకపోకలను పక్కదోవలకు మళ్ళించాడు.

అ. ప్రే. యుద్ధవిలేఖరి క్వరేషి ఇల్లా వ్రాస్తున్నాడు: తీవ్రంగా ఓపినంతసేపు పోరాడి కెస్సెలోరింగ్ సేనలు ఆర్చునుంచి చల్లగా జారినయి. బ్రిటిషుసేన తీపట్టణాన్ని ఆక్రమించి ఇంకా ముందుపోయే ప్రయత్నంలో వున్నయి. శత్రుసేనలు రోంక్కాడాన్చు కోటను పట్టుకొన్నయి. ఇతర భారతసేనలు శత్రుసంహారం చేస్తున్నయి. 13 శత్రు వైదీలను భారత సైనికులు పట్టుకున్నారు. అందు ఇద్దరు ఆఫీసర్లు గూడా వున్నారు.

ఉభయసేనాముల గర్జనలు

"ఐరోపా సంస్కృతి కంతకూ పీఠమైన పవిత్రస్థానం పైకి శత్రువు మాసుకు వస్తున్నాడు యుద్ధానికి సన్నద్ధంకండి పౌరులారా! శత్రువుల నెదిర్చి మన సర్వస్వానికి వచ్చిన ముప్పును పారద్రోలండి అని కెస్సెలోరింగ్ గర్జిస్తున్నాడు." "రోంనగర ప్రాంతాలకు వచ్చివున్నారు నాజీ నియంతృత్వ శృంఖలాలవండి ఈ పట్టాన్ని త్వరలోనే విడిపించి యశోవి రాజితులవండి" అని జనరల్ క్లార్కు శంఖారవం

స్థానిక వార్తలు

మదరాసు, మే 31:

మెకప్టయిలు అడ్వయిజరీ కమిటీ సభ్యులుగ ఆంధ్ర వాణిజ్యసంఘము తరఫున టి. వి. ఎతిరాజులు చెట్టిగారు ఎన్నుకోబడిరి.

మదరాసు కెమిస్టు డ్రెగ్గిస్టుల సంఘము తరఫున రాయబహదూర్గరు మొన్న సివిలు సప్లయిసు డిప్టీకమిషనరుని సందర్శించి అధికారుల ఆర్డినెన్సు ప్రకారం తమకు గల యిక్కట్టులనుగూర్చి విన్నవించిరి. అవన్ని ఇండియా ప్రభుత్వంవారికి తెలిపెదమని వారు దెలిపిరి.

ఎగ్మూరు స్టేషనుకందున్న ప్రభుత్వంవారి కర్రల డిపోయందు ఫారెస్టు గార్డులకు బండివాళ్లకు ఘర్షణజరిగి కొట్టుకున్నందున పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

జగన్నాథను (30) అను ఎ. ఆర్. పి. మెసెంజరు రూ 200 విలువగల గ్రంథాలు తండియూరుపేటలో ఒక వకీలింట దొంగిలించి, పోతున్నాడను అనుమానంపై అరెస్టుచేయబడెను.

మవుంటుబెసు రోడునందున్న డా॥ ఎస్. వి. పాన్నయ్యగారు తమయింట మొన్న రాత్రి రూ 2017 విలువగల నగలు పగయిరా పోయినవని పోలీసువారికి ఫిర్యాదుచేసిరి.

ఉద్యోగవార్తలు

సివిల్ సప్లయిలు కమిషనరు కార్యదర్శి జె. ఎఫ్. సాండర్సు ఐ సి. ఎస్. గారికి జూను 1 వ తేదీనుంచి నెల్లాళ్లు సెలవు ఇవ్వబడింది.

ఎల్. ఎ. బిషప్‌గారికి జూన్ 3 వ తేదీనుంచి మరి పదిరోజులు సెలవు ఒసంగబడింది.

పుల్లంపేట పంచాయతీ

కడపజిల్లాలో పుల్లంపేట పంచాయతీ బోర్డు 1944 ఆగస్టు 1 వ తేదీవరకు పని చేయునట్లు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

టోలుగేటు ముజరా

1944-45 సం॥నందు స్థానిక సంస్థలకు టోలుగేటు వసూలు ముజరాక్రింది రూ 45.2 లయిచ్చుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

నిడదవోలు అగ్నిప్రమాదం

మే 29:— నిన్నరాత్రి నిడదవోలు పూరగాయల మార్కెటు హఠాత్తుగా నిప్పంటుకొని కాలిపోయెను. సుమారు 400 రూపాయలవరకు నష్టము గలిగెనని ప్రజ లూహించుచున్నారు.

క్రొత్త లేబరు కమిషనరు

ఎఫ్. ఆర్. బ్రిస్లీగారు, లేబరు కమిషనరు సెలవుపై పోయెనరు. వారిస్థానే సి. విజయరాఘవనుగారు లేబరు కమిషనరుగా పనిచేయుదురు. వారిస్థానే పబ్లికువర్కు కార్యదర్శిగ కె. రామునిమీనవుగారు నియమింపబడిరి.

డా॥ కె. సుందరరామ రెడ్డిగారు, నెల్లూరుజిల్లా హెల్త్‌ఆఫీసరుగ నియమింపబడిరి.

ఎ. జి. అజయ్యగారు కర్నూలుజిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

అక్కడున్న వై. శేషగిరిరావుగారు నెల్లూరుజిల్లాకు, పి. తిరుమలరావుగారు ప. గోదావరి కృష్ణాజిల్లా జిరిస్ట్రారుగను మార్చబడిరి.

తుంగభద్రప్రాజెక్టు

మద్రాసుప్రభుత్వ పకటన

ఉదకమండలం, మే 30:

తుంగభద్ర నీటిపంపకం విషయమై వైజాం ప్రభుత్వంతో త్వరలో చర్చలు జరుగుతవని తెలుస్తున్నది. ఇటీవల మైసూరు ప్రభుత్వంతో చర్చలు ముగిసి, ఒక సమాధానం కుదిరింది. వైజాం ప్రభుత్వంతో కూడా అటువంటి ఒడంబడిక జరగవలెను. అప్పుడే తుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభం కాగలదు.

ఆంధ్ర విశ్వవిద్

నేషనల్ యిండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

వెనుకటికంటె హెచ్చుగా వ్యాపారము జరిపియున్నది

1943 క్రొత్త వ్యాపారం రు. 1,29,00,000

(ఒకకోటి, యిరవైతొమ్మిది లక్షలు)

గత సాలుకంటె దాదాపు రెండింతలు.

ప్రాస్పెక్టసుకు, యేజన్సీమరియులకు వ్రాసి తెలిసికొనుము:

మేనేజరు,

మర్కంటైల్ బిల్డింగ్సు, 9 లాల్‌బజారు, కలకత్తా.

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.



"లెస్‌లియే"

పనిముట్ల శ్రేష్ఠతను వెల్లడించు ట్రేడుమార్కు.

శ్రేష్ఠమైనట్టియు, సక్రమముగా తయారు చేయబడినట్టియు పనిముట్టుతో పనిచేయుటకు సంతోషముగానుండును. కార్మికునకు ఈ విషయము బాగుగా తెలియును. అందుచేతనే కార్మికులు "లెస్‌లియే" పనిముట్లే కావలెనని కోరుచుందురు.

లెస్‌లియేలో వివిధరకములపనిముట్లు ఉన్నవి:- వివిధరకముల సుత్తెలు, బరమా, చేతి రంపములు, తదితర రంపములు, గొడ్డళ్లు, పాఱలు, సమ్మెటలు, వివిధరకముల వ్యవసాయపరికరములు గలవు.

సక్రమమైన టెంపరుతోకూడిన శ్రేష్ఠమైన ఉక్కుతో తయారుచేయబడినవి.

దట్టివు. లెస్లీ అండ్ కో. (పంజాబ్) లిమిటెడ్.
గ్రాండ్ ట్రంకురోడ్, లాహూరు.
క్లయిబ్రిక్, కలకత్తా, ఫోర్టు, బొంబాయి.



వాడు ఎక్కడ ఉండేది మీకు తెలియదు!

— కాని వాడు "ముతికివలని అపాయమునకు" పాల్పడక క్షేమముగా యున్నాడని తెలియును

వాడు బజారులో తిరుగుచుగాని, లేక చెరువుగట్టుపై ఆడుచుగాని, లేక బంతి ఆటలో దొర్లుచుగాని యుండవచ్చును. వాడు ఎక్కడ యున్నను సరే ముతికి జేసికొను చున్నాడని మాత్రము తెలియును. మీరు కొనిచిన లైఫ్‌బాయ్ అలవాటు ఒక రీవన కాదా? ముతికి అతనికి యే విధమైన అపాయమును గలుగజేయజాలదని మీకు తెలియును. తరుచుగా లైఫ్‌బాయ్ సబ్బుతో శుభ్రముచేయుట విద్దలను ముతికివలని అపాయమునుండి కాపాడుట యెంత మంచిది. ఈ అపాయము అన్ని చోట్ల యున్నది. అపాయకరమైన క్రిమి కీటకములు అన్ని రకములైన ముతికిలోను పెరుగుచున్నవి. అవి సులభముగా జబ్బులకు కారణమై వ్యాధులను వ్యాపింప చేయును. లైఫ్‌బాయ్ విషక్రిమినాశన సబ్బు. హిందూ దేశమంతటలోను ఆరోగ్యమును కాపాడగల మూలవస్తువు యీ సబ్బులో మాత్రమే కలదు. ఇదే లైఫ్‌బాయ్‌ని లోకప్రఖ్యాతికి తెచ్చినది.

ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

లైఫ్‌బాయ్

మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది

ఇది మంచి అలవాటు

L. 53-169 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

హిందుపూర్‌లో కవిసన్మానం

శివభారత కర్తకు గండపెండేరం

గండియారం వెంకటశేషశాస్త్రి కవితా ప్రశంస

(స్వకీయవిలేఖరి)

హిందుపురం, మే 30:

శ్రీ విజయనగర సామ్రాజ్య మహోత్సవ సభకు అధ్యక్షులైన శ్రీ గా॥ హరి సర్వోత్తమరావుగారి ఉపన్యాసమైన తర్వాత (ఉపన్యాసములు నిన్నటి పత్రికలో ప్రకటింపబడినవి) శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు, "శివభారత - కవి-కావ్యము" అను విషయముపై నుపన్యసించుచు, పై మహోత్సవ ప్రాముఖ్యతను చెప్పి, ఇట్టి మహోత్సవములు ముఖ్యముగా దక్షిణదేశమంతటను విరివిగా ప్రజలు విశ్రమమహోత్సవముగా జరుపవలెననియు, ముఖ్యముగా ఆంధ్రభాషకు-దేశమునకు మహోపకారము చేసి రాజ్యమేలిన శ్రీ విజయనగరరాజులు-అందులో శ్రీ కృష్ణదేవరాయలు చేసిన సేవ ఆంధ్రజాతి మరువజాల దనియు, శివాజీ మహారాజుగారు, కృష్ణదేవరాయలు వారు హిందూదేశవాసు లైప్పటికీ ఆధ్యాత్మికంగా ప్రపంచానికే మార్గదర్శకులై ప్రజారాజ్యమును ఏలినవారిలో ప్రథములనియు తెల్పుతు, అట్టి మహనీయుడగు శ్రీ శివాజీ చరిత్ర చాల అద్భుతముగా వ్రాసిన శ్రీ గు॥ శేషశాస్త్రిగారిని ప్రశంసించి, కవులనుగురించి తెల్పుచు శ్రీ సత్యనారాయణగారు ప్రజలలో జాతీయతనుప్రజోపయోగము కొరకు పెంపొందజేయు కవియే ఉత్తముడనియు, ప్రజోపయోగములేని కవిత్వము చేయరాదనియు, అట్టి పవిత్ర కావ్యమైన "శివభారతమును" ప్రజలు పఠించి తద్రీతి నడుచుకొనవలె ననియు, అప్పుడే ఆంధ్రమాతకు-భారతమాతకు స్వాతంత్ర్యము సిద్ధించునని యు తెల్పుచు ముగించిరి. శ్రీ సుందరరామయ్యగారు కావ్యమును ప్రశంసించిరి. శ్రీ పప్పూరు రామాచారిగారు పై కావ్యమును పఠించిరి.

భోజనము లైనతర్వాత ప్రార్థనతో పై మహాసభ ప్రారంభింపబడెను. పై కావ్యముపై శ్రీ విద్వాన్ గు॥ వాసుదేవశాస్త్రిగారు మాటలాడిన తర్వాత శ్రీ విద్వాను విశ్వంగారు మాటలాడుచు పై కవిగారు ప్రజాహృదయ మెరిగి, జనరంజకముగా కావ్యమును రచించినా రనిరి.

శ్రీ శ్రీ॥ ప్రా॥ రామమూర్తి యం ఎ, గారు 'శివాజీ భారతజాతీయతానిర్మాత' అను విషయముపై గంభీరముగ నుపన్యసించుచు భారతజాతీయత బ్రిటిషు ఇంపీరియలిసమునుండి కాని మరియే ఇతర దేశముల నుండి నేర్చుకొన్నది కాని కాదనియు, 'భారత జాతీయత' అని ప్రథమములో ఏర్పడలేదనియు, హిందూ దేశములో 'జాతి-జాతీయత' అని ఏర్పడినది మహారాష్ట్రులనుండియే యనియు, శివాజీ మహారాజుగారి 'జాతీయత - ప్రత్యేకజాతి' యని, హిందూదేశములోనే కాక ప్రపంచములోనే మొట్టమొదటిగ ప్రపంచమునకే మార్గదర్శకు లైరనియు, హిందూదేశము-స్వాతంత్ర్యము- హిందూతత్వము నామరూపాలు లేకపోవుచుండు సమయమున, 'కొండఎలుక' అను శివాజీగారు ఫ్రెంచి విప్లవమునకు ముందే అధికబల సంపదలు కలిగి మహావీరులైన దండయాత్రికారులను జయించి హిందూతత్వమును నిలిపి ప్రపంచమున కంతటికినీ ఆదర్శముగ, మొదటిగ 'జాతీయత-జాతి' అని ప్రత్యేకముగ మహారాష్ట్రజాతిని ఏర్పరచినా రనియు, శ్రీ ఛత్రపతి శివాజీగారి కాలంనుండియే ప్రజారాజ్యము ప్రజలహృదయములు తెలిసి పరిపాలించుటకు ప్రారంభ మైనదనియు, 'భారతజాతీయత జాతి' అని ఒక్కచేత్రిక్రింద ఇప్పటికినీ ఎవ్వరూ ఏరాజా తీసుకరాలే దనియు, అట్టి రాజైన శివాజీగారి కావ్యము 'శివభారతము' వ్రాసినకవిశ్రేష్ఠు డనియు తెల్పిరి.

శ్రీయుతులు కైప వెంకటాచలమయ్యగారు పైకావ్యమునందలిపద్యములను చదివి వినతర్వాత టి. అప్పల నరసయ్యగారు తెలుగువారికినీ మహారాష్ట్రులకును గల సంబంధమును గురించి తెల్పిరి. ఆనోని భాస్కరశాస్త్రిగారు, రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు, హోసపేట వెంకోబరావుగార్లు పైకావ్యములోని పద్యములను చదివిరి.

సేవామందిరము ఆవరణములో పై భలు జరుగు స్థానమునకు "శ్రీ విజయమంటప" మని శ్రీ డా॥ టి నారాయణరావుగారు పేరుపెట్ట కోరగా సభవారందరు అంగీకరించిరి సదరుమంటపము గారడప చేయునారణప్ప అను హిందూపుర వాస్తవ్యునిచే నిర్మింపబడెను. పై మంటపాభివృద్ధికి డా॥ చి॥ నారాయణరావుగారు విజయనగర సామ్రాజ్య సంఘము పరముగా రు 116/-లు విరాళముగా నిచ్చుటకు నెల్లడిచేసిరి.

కవిగండపెండేరము

సభాపూజ - సభానుమతి, అయిన తర్వాత వేదోక్త మంత్ర పఠనలు, మంగళ వాద్యములు జరుగుతుండగా సహాసభలో శ్రీ రావుసాహెబు రొద్దం రాజారావుగారు సభికుల - అధ్యక్షుల అనుమతితో సంప్రదాయప్రకారముగా శ్రీ శివభారత కవిగారైన మహాకవి, కవితావతంస, విద్వాన్ గడియారము వెంకటశేషశాస్త్రిగారికి (బంగారు) కవిగండ - పెండేరమును తొడిగిరి.

కవిసందేశములో శ్రీ కవిగారు తెల్పుచు మహనీయులను తనయందుగల ఆదరాతిశయము కొనియాడి, 'మహనీయుల ఆశీస్సులు తమకు మరింత శక్తినిచ్చి ఆంధ్రవనికి భాషాసేవ చేయుటకు ఎక్కువ అవకాశములు ప్రజలు కల్పించవలెననియు, భగవత్ప్రార్థనతో కవి నడుచుచుండవలెననియు తెల్పుచు, తమ విద్యాభ్యాసము తమ గురువుగారయిన రూపావతారం శేషశాస్త్రిగారి ఆశీర్వాదము, సుందరరామయ్యగారి సహాయముపై తమ 'శివభారత' కావ్యరచన, మొదలగు విషయములు దెల్పి తమకు సన్మానించి తోడ్పడిన మహనీయు లందరికీ ముఖ్యముగ శ్రీ డా॥ చి. నారాయణరావుగారికినీ, సమావేశకర్తలకును - విచ్చేసిన సోదరకవులు, ప్రతిభగుల కందరికినీ తమవందనముల సమర్పించిరి.

అధ్యక్షులుగారు తమ అంతోపన్యాసములో తెల్పుతు ఇట్టి సమావేశములు, సన్మానములు, ఆంధ్రదేశములో జరుగుచుండుట ఆంధ్రుల చరిత్రలో సువర్ణాక్షరములతో వ్రాయదగినదనియు, ఇట్టి సమావేశము జరుపుట కేర్పాటుచేసిన డా॥ చి॥ నారాయణరావు, కల్లూరి సుబ్బారావు, రావుసాహెబు రాజారావు, ఎ. ఎం. లింగన్నగార్లకు తమ ధన్యవాదములు సమర్పించుచు, విచ్చేసిన మహనీయులకు ఇందుకు తోడ్పడినవారందరికీ తమ ధన్యవాదములు అందజేసిరి. శ్రీ పప్పూరు రామాచారిగారు మాటలాడుచు పై కవిగారు 'శివభారతము' వ్రాసి వన్నె కెక్కినటు 'కృష్ణరాయల భారతము' వ్రాయగోరిరి.

చిత్రకళా ప్రదర్శనోత్సవము

హిందుపురము, మే 29:

రాత్రి 7-30 గంటలకు శ్రీ సేవామందిరమున ప్రదర్శించబడిన శ్రీ విజయనగర చిత్రకళాప్రదర్శనోత్సవమును శ్రీ పైడి లక్ష్మయ్య బి. ఎ. బి యల్. (అనంతపురము జిల్లాబోర్డు ప్రెసిడెంటు) గారు ప్రారంభించిరి. ఈ ప్రదర్శనమున పెనుగొండ వాస్తవ్యులు కీ॥ శే॥ సి. యస్. వెంకటరావుగారును, శ్రీ యస్. చంద్రశేఖరం బి. ఎ గారు తయారుచేసిన చిత్రములు ప్రాముఖ్యము నొందుచున్నవి.

చిత్రకళావిషయమై జరిగిన సభకు శ్రీ పైడి లక్ష్మయ్యగారు అధ్యక్షతవహించిరి. అధ్యక్షులు చిత్రకళ విషయమై ప్రసంగిస్తూ, శ్రీ కృష్ణదేవరాయల కాలంలో చిత్రకళ - లలితకళ - సంగీతకళ మున్నగునవి ఏకీభవిగా అభివృద్ధి పొందినవో తెలుపుతూ ఆకాలంలో రాజకన్యలు సహా చిత్రకళను విధిగా అభ్యసించినట్లు ఆకాలపు కావ్యాల్లో మనకు తెలుస్తున్నదనియు, ప్రస్తుతం తగినపోషణ లేక వెనుకబడుచున్నదనియు, అయినా మనరాయలసీమలో కీ॥ శే॥ సి. యస్. వెంకటరావు వంటి మహనీయుల కృషివల్ల కొంత అభివృద్ధి కలిగినదనియు వీరు మనలను పీడిపోయినందున మనరాయలసీమకు తీరరాని కొరత ఏర్పడినదనియు, ఇంకను ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో శ్రీ దామెర్ల రామారావు వంటి మహనీయు, కృషిచే కళ వృద్ధి పొందుచున్నదనియు నుడివిరి.

తరువాత శ్రీ యస్. చంద్రశేఖరం, శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగార్లు ప్రసంగించిరి.

హిందీ సభలు

ది 5-6-44 న పెనుగొండ (తణుకు తాలూకాలో పశ్చిమ గోదావరిజిల్లా హిందీ ప్రచారక సమ్మేళనమున్నూ, తణుకు తాలూకా హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవమునూ ది 6-6-44 న రాజోలులో తూర్పు గోదావరిజిల్లా హిందీప్రచారక సమ్మేళనమున్నూ, రాజోలు తాలూకా హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవమున్నూ జరుగును.

ప్రకటన

కడపజిల్లా సిద్ధవటము గ్రామ కాపు దస్థురాలగు సముద్రాల వెంకటకృష్ణయ్య శ్రేష్ఠిగారి భార్య వెంకటలక్ష్మమ్మ, ఇందు మూలమున యావత్తుమందికి తెలియపరచుట యేమనగా.

నా భర్త వెంకటకృష్ణయ్య, ఆయన సహోదరులు 1910 సంవత్సరములో విభాగాలు పోయిన లాగాయితి యెవరి భాగమునకు వచ్చినట్టి ఆస్తిని వారు అనుభవించుకొనుచు వచ్చితన భాగమునకు తాను స్వయముగా సంపాదించినట్టిన్ని, తాను అనుభవించుచుండునట్టిన్ని, యావత్తుస్థిరచరాస్థులను నాకు సర్వహక్కులతో చెందచేయుచు 9-2-44 తేదీ గల వీలునామాను వ్రాయించి రిజిష్టరు చేయించి 25-2-44 తేదీన చనిపోయినాడు. ఆయన తాలూకు ఆస్తియందు నాకు తప్ప మరెవ్వరికి హక్కులేదు. నిజమిట్లుండ వెంకటకృష్ణయ్య విభక్త సోదరుడు వెంకటసుబ్బయ్య కుమారులగు S. నాగయ్యశెట్టి, S. సత్యనారాయణశెట్టిగార్లు 1-4-44 తేదీ గల ఆంధ్రపత్రికలో వెంకటకృష్ణయ్యయున్నూ తామున్నూ అవిభక్తులమనియు జాయింటు కుటుంబ ఆస్తిని గురించి ఆయన వ్రాసిన వీలునామా చెల్లదని మొదలగు సంగతులతో ఒక ప్రకటన వేయించియున్నారు. అందులోని సంగతులు నిజమైనవి కావు. వెంకటకృష్ణయ్యయున్ను అతని సహోదరులున్ను 1910 వ సంవత్సరములో విభక్తులైయున్నట్టు మదరాసు హైకోర్టులో తీర్మానమ్ము సహా అయివున్నది. యిట్లు వుండిన్నిన్నాకు యిబ్బంది, నష్టము కలిగించవలెనను దురుద్దేశ్యముతో పైన చెప్పిన ప్రకటన వేయించియున్నారు. సదరు ప్రకటన సరియైనది కాదని నాగయ్యశెట్టి పక్షాలకు సహితము నోటీసు వకీలు ద్వారా యివ్వబడియున్నది. నా భర్త వీలు ద్వారా నాకు సంక్రమించిన ఆస్తిని సర్వవిధములుగా అనుభవించుటకు గాని పరాధీనములు చేయుటకు గాని నాకు అధికారము వున్నదని యిందువల్ల యావత్తుమందికి తెలియచేయడమైనది

సముద్రాల వెంకటలక్ష్మమ్మ.

రూ. 1,000 లు పందెం

అద్భుత పరిశోధన

మ్యాజిక్ రింగ్

ఈ వుంగరము మ్యాజిక్ మెస్మరిజం శక్తితో తయారుచేయబడ్డది. దీన్ని ధరించిన వారికి అపజయమనేదిలేదు. అన్ని ఆపత్తుల నుండి అది కాపాడుతుంది. మనుష్యులు వశమవుతారు. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగములలో జయం కలుగుతుంది. ఇది అంగరక్షకుడుగా పనిచేస్తుంది. మొదటిరాత్రిలోనే యీ వుంగరంయొక్క ప్రభావం వెల్లడి అవుతుంది. ఖరీదు రు 1-15

ప్యాకింగు పోస్టేజియోస్ట్రా 0-13-0

3 వుంగరాలు రు 5/- 12 వుంగరాలు రు 18/

గుణం లేకపోతే ఖరీదు వాపసు

4 (2-57)

MOHANI BHANDAR

P. B. 233, LAHORE.

రాజా స్నో

మొటిమలను పోగొట్టి అందము నిచ్చును

వెల రు. 1-4-0.

రాజా స్నో హైర్ ఆయిల్

సీసా ఖరీదు రు. 2/-

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"వివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యెంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా దాన్ని వాడబడి నిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని పెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

భారత విమానదళానికి వెంటనే కావాలి



WIRELESS OPERATOR

METAL WORKER

ARMOURER

WELDER



ELECTRICIAN

నేలమీదపనులు చేయువారు

★ పూర్తిగా అర్హత గల టెక్నిషియనుగా వుండవలెనని కోరిక కలదా?

★ ఈ దివ్యమైన అవకాశాన్ని మీరు పోగొట్టుకోవచ్చునా?

★ దిగువ తెలిపిన వాటిల్లో మీ కేదియిష్టము?

వైర్లెస్ ఆపరేటరు

మెటల్ వర్కరు

ఆర్మరర్

వెల్డర్

యెలెక్ట్రిషియను

ప్రారంభ తర్ఫీదులో మీకు నెలకు రు 60/-లు యివ్వబడును.

మంచిజీతంతోపాటు మీకు ఉచితంగా దుస్తులు, పుష్టికరమైన ఆహారం, మంచి వైద్యచికిత్స, ఆటలకు సౌకర్యాలు, యితర అనేకమైన సదుపాయాలు, కన్సెషనులు యివ్వబడును. రానుపోను ఉచితంగా ప్రయాణంచేయుటానికి రైల్వే వారంటులతో కావలసినంత శలవుగూడ యివ్వబడును.

మీరు చురుకుదనంగా వుండి పనిలో శక్తిసామర్థ్యాలు చూపుతుంటే త్వరగా ప్రమోషను, జీవితంలో హెచ్చింపు కలుగుతుంది.

భారత వైమానికదళంలో ఆఫీసర్లను నూటికి 40 మందిని ర్యాంకులలో నుంచే తీసుకుంటారు. అర్హతలు, నాయకత్వానికి తగిన లక్షణాలు వున్న ప్రతివారికి ఆఫీసరుల హోదాలోకి పోవటానికి సమానంగా అవకాశం వుంటుంది.

యుద్ధానంతరం దొరికే అవకాశాలకు యిప్పుడే తయారుగండి. భారత వైమానికదళంలో టెక్నిషియనులుగా పనిచేసి, మంచిశక్తిసామర్థ్యములూ కలిగివున్నవారికి యజమానులు ప్రధానంగా గమనిస్తారు.

మీరు మెట్రిక్యులేషన్ గాని అంతకు సమానమైన పరీక్షగాని ప్యాసయి వున్నయెడల, ఉచితంగా అత్యుత్తమైన టెక్నికల్ ట్రెయినింగు పొందు యీ అవకాశాన్ని ఉపయోగించుకొండి. ఈ టెక్నికల్ వుద్యోగాలలో యేదయినా నొకదానికి వెంటనే దరఖాస్తు పెట్టుకోండి.

యువకులకు సరియైనది ఐ.ఏ.ఎఫ్.

service of youth I.A.F

దిగువ తెలిపిన జాబితాలో ఏ రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు.

దక్షిణపు యేరియా

పబ్బాక్ రోడ్,
బెంగుళూరు.

వుడుప్పేట లైన్సు,
మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.

అవనాసిరోడ్,
కోయంబత్తూరు.

మధురరోడ్,
తిరుచునాపల్లి.

భారత్ బిల్డింగ్,
రైల్వేస్టేషన్‌రోడ్, తిరువేంద్రం.

"సోరాబ్ మేనర్",
బందరురోడ్, బెజవాడ.

శ్రీరామవర్మ క్లబ్ బిల్డింగ్సు,
యెర్నాకులం.

గ్యారంటీ బహుమతులు **రూ 500 లు** పోటీచేసి గెలవండి!

ప్రైజులిస్టు మీ పూర్తి ఎడ్రసులతో ప్రకటింపబడును. మాకు రాబడి హెచ్చినను, తగ్గినను బహుమతుల మొత్తము మారదు.

మనోహరీ కాంపిటీషన్ నెం. 12

రూ. 300 సీలు ఆన్సరుతో సరిపోయిన కూపనులకు!

రూ. 200 ఒకటి, రెండువరుసలు తప్పిన కూపనులకు!

కిపాల్యూషన్ సీలు వేసి డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేసితిమి

కూపను 0-8-0. రూపాయికి 8 కూపన్లు. 5-8-0 లకు 20 కూపన్లు.

	20	

ముగింపు తేదీ 15—6—44

ప్రక్కనున్న కూపనులో ఎటుకూడినను మొత్తము (50) అరువది రావలెను. ఒకసారి ఉపయోగించిన అంకెను మరొకసారి ఉపయోగించకూడదు. మేనేజరు చేయు తీర్పులన్నిటికి యిష్టపడువారే పోటీ చేయవలెను. ప్రైజులిస్టుకొరకు 6 కానీట్లలు విడివి పంపాలి. ఫలితములు 27—6—44 ఆంధ్రపత్రికలో ప్రకటింపబడును.

మేనేజరు:—మనోహరీ కాంపిటీషన్స్, కాకినాడ.

శ్రీ గనోక్సైల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.

ఈశ్వర్ కంపెనీ, పి.బి.127. మద్రాసు.

కురుపులు, మొటిమలు, వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరకును

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

LOVE LETTERS

Confidential correspondence between two souls A rare collection of 23 private Letters of Love and Romance Best booklet for lovers Price Rs 1/4 postage /4/ 7(2 56)

KARTAR SINGH ATISH

59 Lal Chauk LAHORE

డైమండ్ అద్దపిం రంగులు

మీ యింటివద్దనే స్వయం 11 రకాలు వస్త్రాలు లోలోపలం వెలుపలివిను ప్రతిచోట దొరుకును

అన్ని పట్టణాల్లో యేజంట్లు కావాలి

Diamond Soap Co, Bombay 4

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు విల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం 7, సారంగపాణి కోయిల్ స్ట్రీట్, కుంభకోణము | తిరుచినాపల్లి బ్రాంచి 18, అండార్ కిడ్డి, తెప్పకుళం

Tel COOPFIRE Phone No 4361 P B No 1249

కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్ఆఫీసు

379, చైనాబజారు రోడ్డు, ప్రావిన్షియల్ కో-ఆపరేటివు బ్యాంకు బిల్డింగు, మదరాసు

ప్రెసిడెంటు

దివాన్ బహదూర్ ఎం బాలసుందరంనాయుడు, C I E

వైస్ ప్రెసిడెంటు

రావుబహదూర్ ఎ. ఆర్. స్వామియయ్యమొదలియార్, M L C

1 మీ గృహములకు, చరాస్థులకును, అగ్నిప్రమాదములవల్ల పంథివించు నష్టములకు మా సంఘములో అగ్ని భీమా చేసుకొనిన యెడల మేము మీకు సహాయము చేసెదము

2 మా సంఘము హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారము చేయుటకు ప్రప్రథమములో స్థాపింపబడిన అగ్ని భీమా సహకార సంస్థ

3 ఆశాంతి అల్లర్లులు యెక్కువగాయున్న ఈ రోజులలో మీకు మీ ఆస్థులకు బందిపోటులవలన నష్టము సంభవించవచ్చు ఇట్టి పరిస్థితిలో మా సంఘములో మీరు భీమా చేయిస్తే బందిపోటులవలన మీకు కలిగే నష్టములుకూడ తీరస్తాము

4 సహకారసంఘాల రిజిస్ట్రారుయొక్క తనిఖీకిలోబడి మా సంఘము దినదినాభివృద్ధి గాంచుచున్నది

అన్ని చోట్లను యేజంట్లు కావలెను

వివరములకు ఈ దిగువవారికి వ్రాయండు

నందూరు రామకృష్ణారావు, కాకి రామారావు అండ్ కంపెనీ, ప్రిన్సిపలు యేజంట్లు, పవరుపేట, ఏలూరు

బి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపలు ఏజంటు, పార్కురోడ్డు, బెజవాడ

బాలాంతరపు సూర్యనారాయణరావు, ప్రిన్సిపలు ఏజంటు, కాకినాడ

ఎ శ్రీరాములునాయుడు, ప్రిన్సిపలు యేజంటు, బదరు

పి షణ్ముగం, B A, సెక్రటరీ, మదరాసు

కో-ఆపరేటివు ఉద్యమమున పనిచేయుచున్న ప్రముఖులందు డైరెక్టర్లుగానున్నారు

"లాభంలేదు! నాశక్తి ఉడిగింది!"

నేను పూర్తిగా అలిసిపోయినాను సరిగాఆడలేను నామీలంగా నీఆటకూడా పాడవుతుంది అని తనస్నేహితుడికి చెప్పగలవాడు నిజాయితీ మనిషి అటువంటిధైర్యం మీకున్నదా? మీ శక్తి యావత్తూ ఉడిగిపోయిందని మీ ఆఫీసు యజమానితో అనలు చెప్పగలరా?

రేపటికల్లా మరోమనిషికండి!

అలంబిక్‌వారి నెర్వితోన్ మిమ్ము ఇటువంటి దుర్గతినుండి తప్పక రక్షించగలదు ఇంతకంటెకూడా ముఖ్యమైనదేమంటే, నిస్సత్తువ ఎర్పడి మీ ఆరోగ్యం భగ్నంఅయే చిహ్నాలు కనిపించినస్థితిలో అది మీకు నూతనారోగ్యమూ శక్తీ చేకూర్చగలదు అది నరాలను సరిచెయ్యటంలో పెట్టిందిపేరు గనుక "నరాల మీద జీవించటం" అనే దుస్థితిని సరిచెయ్యగలదు

రుగ్మత ఎర్పడేవరకూ అశ్రద్ధచేయక మీ ఆరోగ్యంలో లోపం కలిగినట్లు తోచగానే వెంటనే నెర్వితోన్ పుచ్చుకోటం ప్రారంభించి దానితోపాటు అధికంగా విశ్రాంతికూడా తీసుకోండి

నెర్వితోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్, బరోడా

AL 216

గోదావరి పుష్కరము

యాత్రికులకు యేర్పాట్లు

గోదావరి పుష్కరము ఎక్కడు ప్రారంభము అనే విషయమునుగురించి అభిప్రాయ భేదములున్నవి పెద్దలూర్గయ్యగారి పక్షమువారు స్వామి బహుళ చతుర్దశినుండి అని వ్రాసినారు అంగా జూను 11 వ తేదినుండి ప్రారంభము వీరు మాధ్యసిద్ధాంతముమీద ఆధారపడియున్నారు చిన్నపూర్గయ్యగారి పక్షమువారు త్రయోదశి బహుళ చతుర్దశినుండి ప్రారంభము అని వ్రాసినారు జూను 19 వ తేదీనుండి వీరిప్రకారము ప్రారంభమగును వీరు దృక్ సిద్ధాంతముమీద ఆధారపడియున్నారు ఇరుపక్షములవారును అంగీకరించిన తేదీలు 19, 20, 21, 22 జూను ఈ రోజులలో నూటికి 90 మంది తీర్థమాడుదురు

యుద్ధము మూలముగ రైళ్ల సౌకర్యము లేవు-గత పుష్కరములో 5 లక్షల మంది యాత్రికులు-మునిసిపల్ లెక్కల ప్రకారము, రాజమహేంద్రవరపట్టణము విచ్చేసినారు ఇదు 1½ లక్ష జనసమూహమే రైళ్లమీద వచ్చినారు తక్కినవారు పడవలు, బళ్లు, బస్సులు మీద వచ్చినారు యుద్ధము మూలముగ ధరలు పెరిగిన రైళ్లకును, వర్తకులకు అంతాలాభమే. అందుచేత కనీసము 4 లక్షల మంది అయినా యాత్రికులు వస్తారని అంచనా వేసినారు

పట్టణ ఆరోగ్యమును కాపాడుట ను, ప్రజలకు అన్ని సౌకర్యములు ఏర్పాటు చేయుటకును మునిసిపల్ అధికారులు చాలా కృషి చేయుచున్నారు ప్రత్యేకసిబ్బంది ఒక వందమంది పాకీవాండ్రు, 5 గురు హెలు ఇన్స్పెక్టరులు, ఒక ప్రత్యేక హెలు ఆఫీసు గత పదిదినముల నుండి కాలేజీవీధి విషయమై శ్రద్ధవహించి పనిచేయుచున్నారు పట్టణములోని అన్ని యింట్లు పెరడు సంశుభ్రపరచుచున్నారు పెరడులలోని గడ్డిని తీసివేయుచున్నారు జూను 5 వ తేదీనుండి, పైన వివరింపబడిన ప్రత్యేకసిబ్బందికాక, యింకా మన్నురు హెల్తుఆఫీసరులు, 15 హెల్తు ఇనస్పెక్టరులు, 150 మంది పాకీవాండ్రు పనిచేయుదురు

యాత్రికులకు వైద్య సహాయము నిమిత్తము మూడు డిస్పెన్సరీలు ఏర్పాటు చేయబడినవి కోటిలింగాలవద్ద పుష్కరము క్యాంపులో ఒక డిస్పెన్సరీ పనిచేయును. జయిలురోడ్డుమీద ఒక ఆసుపత్రి ఏర్పాటు చేయబడినది - అంటురోగులను జయిలురోడ్డు ఆసుపత్రికి పంపుదురు మూడవ డాక్టరుగారు గవర్నమెంటు ఆసుపత్రిలో అసిస్టెంటు సర్జనుగారి సహాయముగా నుండి పనిచేయుదురు ప్రత్యేకవర్నలు, కాంపౌండరులను కూడా ఏర్పాటుచేసినారు

కోటిలింగాలవద్ద పుష్కరము క్యాంపులో 60 పెద్దపాకలు వేస్తున్నారు ఒకొక్క పాకలోఁ 6 కుటుంబాలుండవచ్చు మొత్తముమీద 360 కుటుంబములకు ఏర్పాట్లుచేయబడినవి ఎలక్ట్రిసిటీ, నీళ్ల పైపులుకూడ వున్నవి

యాత్రికులకు సేవచేయుటకుగాను 150 మంది బోయి స్కౌటులును పైనుండి తెప్పించుచున్నారు పట్టణములో 150 మంది వాలంటీరులను, 50 మంది స్త్రీవాలంటీరులను ఏర్పాటుచేసినారు వారు స్నానాల రేవు వద్ద, వైశ్యవద్ద యాత్రికులకు సహాయము చేయుచుందురు

యాత్రికుల బసలనిమిత్తము ఖాళీస్థలములన్నిటిలోకూడా మునిసిపాలిటీ వారు పాకలు వేయించుచున్నారు

ఆంధ్రమహాసభ గోదావరి పుష్కరము కమిటీవారు ప్రదర్శనము నొకదానిని ఏర్పాటుచేసినారు వీరు 130 స్టాళ్లు ఏర్పాటుచేసినారు. మదరాసు, మైసూరు దొరతనములఅన్ని డిపార్టుమెంటులవారును యీప్రదర్శనములో పాల్గొనుచున్నారు తిరువాన్కూరు దొరతనమువారు ఎక్సిబిట్సు మాత్రము పంపుచున్నారు.

గోదావరి పుష్కరమునకు జయపూర్ మహారాజావారు, సర్ విజయరాగారు, ఉయ్యూరు రాజాగారు, సర్ యస్ రాధాకృష్ణన్‌గారు, తదితరులు వచ్చెదరని తెలియుచున్నది

అఖండగౌతమీ పుష్కర ఉత్సవముల సందర్భమున విజ్ఞాన సభలనుకూడా ఏర్పాటు చేసినారు ఈ విజ్ఞాన సభలకు శ్రీ కాంగ్రేసుల జగన్నాథరావు గోపాలరావు బి ఏ బి యల్ గారు కార్యదర్శి, 50 మంది పండితులు మంచి వ్యాసములను వ్రాసి కార్యదర్శిగారికి పంపినారు ఇంకొక 50 మంది సభలకు విచ్చేసి ఉపన్యసించెదరని వ్రాసినారు ఈ విజ్ఞానసభలను గౌతమీ విద్యాపీఠముగా మార్చుటకు కార్యదర్శి శ్రీ కాంగ్రేసుల గోపాలరావు గారు ప్రయత్నించుచున్నారు కనీసము వక్ష లక్ష రూపాయిలైన్నను సమకూరుచేయుటకు వారు ప్రయత్నించుచున్నారు ఆంధ్రదేశములో వెయ్యి రూపాయలు యిచ్చేది వంద మంది వ్యక్తులు తప్పక దొరుకుదురని వారు విశ్వసించుచున్నారు శ్రీ కాంగ్రేసుల గోపాలరావుగారు జమీందారులు, దీక్షగలవారు వీరి ఆశయము నెరవేరనని తలంపవచ్చును

ఐ.సి.ఎస్ ఉద్యోగికేసు

తీర్పు జూన్ 5 వ తేదీ

రాజమహేంద్రవరం, మే 31.—ఆర్ స్వామినాథన్ ఐ సి ఎస్ కి అవ్యక్తరమయ్యగారుపై బోనస్ సంబంధి ఉపేక్షపక్షముల వాదనలు పూర్తి అయినవి న్యాయమూర్తులు రాజమహేంద్రవరంగారు తీర్పు మిత్తి 5 జూను తేదీకి వాయిదా వేసిరి

స్వ వి

అంధ్రపట్నాల్లో బియ్యం రేషనింగు

మే 28 నుండి ప్రారంభమైంది

కొనాలి, మే 31.—నిన్నటి నుంచీ బియ్యం రేషనింగు ప్రారంభమైంది మనిషి 1 కి, సోలెడు బియ్యం ఇస్తున్నారు కార్డులు లేని పేద ప్రజలు కూలీలు రేషనింగ్ ఆఫీసు వద్ద గుంపులుగా చేరివున్నారు ఫుడ్ కంట్రోలరు గ్రేగారి చటకు నిన్నటివరి

బియ్యం రేషనింగు

కాకినాడలో బియ్యం రేషనింగు మే 28 నుంచి అమలులోనికి వచ్చింది 47 డిపోలు తెరవబడెను రేషనుకార్డులు నగరవాసులకు పంచిపెట్టబడెను

నెల్లూరులో రేషనింగు

మే 30.—నెల్లూరులో మే 28 నుంచీ బియ్యపు రేషనింగు ప్రారంభించినారు. కొందరు కార్డు తీసుకొని అంగళ్లకు పోవుచున్నారు

నెల్లూరులో కట్టెలు కొర్రలు లేనందున ఒక్కమాట కొందుకొని భోజనము చేయుచున్నారు (స్వ వి)

మదరాసు రేడియో

జూన్ 1 గురువారం

(వి యు యం 211 మీ) ఉ॥ 8 30 మ॥ 2-10 యస్ లక్ష్మీనారాయణశాస్త్రి (విదేలు) మ॥ 1 0 3 0 యం ఆర్ గోపాలరత్నం మ॥ 1-40 2 30 రికార్డులు సా॥ 4 30 జగన్నాథపింగళి 5 30 రా॥ 10-0 యం వి సరస్వతి 6 40 రికార్డులు 7 0 యస్ నరసింహులు 8 0 పైగటం వందేవారి 9-0 కూరికాయలు ఎక్కువగా వండించాలి (ఆంగ్లమున ప్రసంగం)

మదరాసు 2 ఉ॥ 7-40 మ॥ 2 5 తెలుగులో వార్తలు సా॥ 7-0 నేటి విశేషము (తెలుగు ప్రసంగం) 7 10 గ్రామీయులైతెలుగులో ప్రసారం రా॥ 9 20 జగన్నాథ పింగళి

జూన్ 2 శుక్రవారం

(వి యు యం 211 మీ) ఉ॥ 8-30 మ॥ 2-10 యస్ బాలాంబా మ॥1-0 స్త్రీలతైతెలుగులో ప్రసారం మ॥ 1-40 2 30 రికార్డులు 3 0 రా॥ 7 0 టి పద్మనాభన్ సా॥ 4 30 రా॥ 10 0 కీవలూరు సుబ్రహ్మణ్య అయ్యరు 7 45 కొత్తపల్లి (తెలుగు ప్రసంగం) 8-0 మీనాక్షి సుబ్రహ్మణ్యం

మదరాసు 2 ఉ॥ 7.40, మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 6-40 రసతరంగిని 7 0 టి పద్మనాభన్ 7 10 గ్రామీయులైతెలుగులో ప్రసారం రా॥ 9-30 తెలుగులో హరికథ

మదరాసు ధరలు

మదరాసు, మే 31.

వేరుసెనగ (531 పౌ॥ కా॥ 1 కి ఎక్కువోస్తా గిడ్డంగుల) క్రొత్తరకం మెషినాడ్రు డిలీ అపీసువెల 68-3-0; 69-12-0 వేరుసెనగనూనె (ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది) 1 కి నెక్కు రకం 155-0-0 156-0-0 ఎక్సుపెల్లర్ పేల్చుటాక్సుతో పాటు 162-0-0 కొబ్బరినూనె 38 పౌనుగలదన్ 1 కి 17-4-0 కొబ్బరి కాయలు (పిలోసు రకం) 1100 కి 130-0-0, 150-0-0; రెండో రకం కొరకాచేరు 95-0-0 105-0-0; ఆముదము (ముడిదిలవరం) ఎక్సు పెల్లరు వర్ ఇంగ్లీసు కాండి 500 పౌనుగలది 11 కి రకం 204-0 0

చక్కెరలు: పొన్నూరు 45-12-0; 48 14-3 బంగారు, వెండి: సవరను 1 కి (ఎల్లరదర) 51-8-0 పెద్దబంగారు తులం 74-10-0; సీమవెండి తులము 100 కి (రెడి) 132 8 0; తులంవెండి 1 కి 1-6-0

సేల్స్‌టాక్సు ప్రత్యేకం

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, మే 31

వెండి హాజరు	132-14-0
,, సెటిల్మెంటు పోయిదా	131-6-0
బంగారు హాజరు	74-1-0
,, సెటిల్మెంటు పోయిదా	74-1-0
సవరను	51-2 0

గోదావరి పుష్కర సందర్భమున చిత్రకళా ప్రదర్శనమును కూడ జరుపుటకు ఏర్పాటులు చురుకుగా జరుగుచున్నవి

విజ్ఞాన సభల ఆహ్వానసంఘమువారు పుష్కరమునకు వచ్చు వారికి బస్సులు, భోజనములు సీతంపేటలో ఏర్పాటు చేయుచున్నారు కొన్ని పాకలు వేయబడినవి. మోటరు వర్కుషాపు ఏర్పాటు చేయబడినది

రాజమండ్రి, రామచంద్రపురం తాలూకాల వర్తకులు, స్పెక్టేటరీ యజమానులు, పుష్కరము గోదావరిలో గోపాలకి యిరవది వేల మందికి ఉచితముగా భోజనము పెట్టుటకు ఏర్పాటులు చేయుచున్నారు

నడింపల్లిలో హత్య

తణుకు, మే 29

నడింపల్లి మిర్యాలు స్వామి కొడాలి వెంకయ్య కొడుకు కోటయ్య తన యింటిముందు 28-5-44 నాడు పండుకొనియుండగా అర్ధరాత్రి ఆయనకోసం వచ్చి తనిఖీ కలదని మీదపడి తిట్టి పోసి పొడిచినట్లు గాయపడుచున్నట్లు తెలిసినది యీ సంగతి తెలుసుకున్న పోలీసువారికి రిపోర్టుచేయబడెను పోలీసువారు నడింపల్లి వచ్చి విచారించి శవపంచాయతీ చేసి శవమును పరీక్షనిమిత్తం తణుకు పంపి యీ హత్యానేరమును పోలీసువారు విచారణ జరుపుచున్నారు

కుష్ఠు, బొల్లి వగైరా

సుహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితము జి వి రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో (రిటైర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

నోటీసులు

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే

ఫుడ్ డిపార్టుమెంటు-నష్టములు

ఫ్రీ డెలివరీ బదులుపై పెండ్లిగాని లేక ఆర్డర్లుగాని పంపినవారు అట్టిని ఆగూ స్టాకు డపోగిడ్డంగులకు ఫ్రీ డెలివరీచేయుట అని అన్వయించుకొనవలసినదని దయచేయబడుచున్నదని తెలియజేయుచున్నాము అందుచే అవకంట్రోల్ స్టేషనులనుండి కన్‌సైన్‌మెంటు ఫుడ్ కంట్రోలరుకు మళ్లించుచేయకపోవుట ఆలస్యముగా మళ్లించిన కన్‌సైన్‌మెంటు తరగట్టబడును ఇందువలన దయచేయబడుదారులకే బాధ్యత ఉండును గాబట్టి రేకు ఇన్వాయిస్‌లకు కూడ దయచేయబడుదారులే సంజాయిషీ చెప్పవలసియుండును

ఆర్డరునుసరించి అవకంట్రోలునుండి పంపే ఫ్రీ డెలివరీ కన్‌సైన్‌మెంటు "రైల్వే"కు గాని ఏజంటుకుగాని కన్‌సైన్ చేయవలసియుండును

ఫుడ్‌కంట్రోలరు

గోదావరి వెస్టరన్ డెల్టా రైతుమహాసభ

ఏలూరు తా॥ పోతునూరుగ్రామంలో జూను 3 వ తేదీ ఉ॥ 9 గం॥

అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, సి బి ఇ (దేవస్థాన వ్యవసాయకుల సంఘము)

ప్రారంభకులు రా॥ బి॥ కల్లిచిట్టి అబ్బాయినాయుడుగారు

గోదావరి వెస్టరన్ డెల్టా రైతుసోదరు లెల్లరు విచ్చేయ ప్రార్థన

చలసాని రామయ్య, మంగళంపల్లి చంద్రశేఖర్ } కార్యదర్శులు

జవ్వాది లక్ష్మయ్య, ఆహ్వానసంఘాధ్యక్షుడు

పశ్చిమగోదావరిజిల్లా రైతుమహాసభ

ఏలూరుతాలూకా పోతునూరుగ్రామంలో జూను 3, 4 తేదీలు

అధ్యక్షులు శ్రీ లూరి సుబ్బారావుగారు, ఎం ఎల్ ఏ

ప్రారంభకులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, సి బి ఇ (అధ్యక్షులు, దేవస్థాన వ్యవసాయకుల సంఘము)

పతాకోత్సవం శ్రీమతి భరతీదేవిరంగా (మాజీ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలు)

చేతిపరిశ్రమ ప్రదర్శనం శ్రీ కలూరి నాగభూషణచౌదరిగారు, బి ఏ, బి ఎల్

ప్రతినిధి రుసుము రు 1/-

పట్టణాలలో రైతుసోదరులందరు తప్పక విచ్చేయ ప్రార్థన

కొమ్మా రెడ్డి బాబయ్య, ఆహ్వానసంఘాధ్యక్షుడు

సామవేదం సత్యనారాయణమూర్తి, కార్యదర్శి

షరా:—పోతునూరుగ్రామం ఏలూరుకు 7 మైళ్లు బస్సు సర్వీసు కలదు భీమడోలు స్టేషనుకు 6 మైళ్లు ఎండ్లు దొరుకును తూర్పునుండి వచ్చువారు గుండుగొలనువద్ద దిగవలెను ఎండ్లు ఎర్పాటు చేయబడును

ప్రకటనలు

నేను యిచేవల బెజవాడ తాలూకా యడవల్లి గ్రామంలో నా తండ్రి కోసం గ్రామంగారి యింటికి వచ్చిటప్పుడు నా యింటిలో యిచ్చుకి ఖరారు చేసి దస్తావేజు నా తండ్రిని నా తమ్ముడు నా మేనల్లుడు క్రిష్టయ్య కోసం పట్టాపుస్తకాలు వగైరాలున్న, నా మేనమామ గ్రామం కానూరు గ్రామం అని గ్రామం నా పేరు పెట్టించుటకున్న, నా తండ్రిగారు నా పసుపుకుంకుమ క్రింద యిచ్చుటకు కానూరు గ్రామంలోని చుట్టుమెట్ట నీటి తీర్పు విషయంలో అర్జీపెట్టారని వుంటున్న మందులు మాయగాలు చెప్పి కొన్ని కాగితములపైన నా సంతకములున్న వ్రేలిముద్రలున్న, మరికొన్ని కాగితములపైన చేట్లు అంటించి నా యొక్క సంతకము, వ్రేలిముద్రలున్న మొత్తం ఎనారు 5, 6 కాగితములపైన పైభాగముగా సంతకములు వ్రేలిముద్రలు తీసుకొనివున్నారు నేను దరిమిలా, నా అత్తగారి గ్రామం వచ్చి విచారణ చేసుకొనగా నా తండ్రి వగైరాలు, చెప్పిన మాటలు అసత్యమైనవి కనుక కాగితములపైన దస్తావేజు వగైరాలు సృష్టించే యెడల అట్టివి యేమాత్రమున్న చెల్లనేరవనిన్నీ నన్ను బైంగు చేయరాదనిన్నీ అట్టి కాగితములపైన దస్తావేజులు వగైరాలు సృష్టించునప్పుడు వినియోగించేవారు యెడల ఆ విధి యోగించేయెడల ఆ విధి యోగించేవారు నేను జరపబోవు క్రిమినల్ సివిల్ కార్యములకు బద్దులై యుండరనిన్నీ ఇందుమూలముగా స్వజనులకు తెలియచేయటమైనది ఎవరు కాగితములపైన తప్ప యింతవరకు నేను దెట్టి పోనోట్లు దస్తావేజు వగైరాలు యెవనిన్నీ నేను వ్రాయించి సంతకములు చేసియుండలేదు

గం

అరవపల్లి శేషశాయివర్మగారి భార్యా రామతులశమ్మ,

పెనమలూరు, బెజవాడతాలూకా 29-5-44

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి విజయసింధూరము మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు



Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patri Press 7 Thambu Chetty St, Madras.